www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 143 మంగళవారం, ఫిబ్రవరి 17, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad





ఎఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం
## గర్వకారణం
ప్రపంచ దేశాలకు ప్రధాని మోడీ ఆహ్వానం



2లో

బిల్‌గేట్స్‌కు ఆహ్వానం
## పలకడం ఆనందం
పలు రంగాల్లో ఆయనతో చర్చిస్తున్నాం
ఎక్స్ వేదికగా ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి


2లో




శబరిమల తదితర ప్రాంతాల్లో
## మహిళలకు ప్రవేశం
విచారణకు 9మంది న్యాయమూర్తులతో ధర్మాసనం
ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు సుప్రీం విచారణ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16 :** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలోకి అన్ని వయసుల మహిళలకు ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన 67 పిటిషన్లపై త్వరలో విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. పలు మతపరమైన ప్రదేశాలలో మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక నివేదికలు సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ మిగతా2లో...

గందరగోళంగా మున్సిపల్ చైర్మన్ల
# ఎంపిక



మెజార్టీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు హస్తగతం
ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగా
హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం
ఎక్స్ అఫీషియో సభ్యులల బలంతో కాంగ్రెస్ పైచేయి
ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్
కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటన
కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి
కోరం లేక 11 మున్సిపాలిటీల్లో ఎన్నిక వాయిదా

**హైదరాబాద్,ఫిబ్రవరి16 :** తెలంగాణలో మున్సిపల్ ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎన్నికలో తీవ్ర గందరగోళం నడిచింది. పలుచోట్ల ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధిక సీట్లు సాధించినా కొన్నిచోట్ల ఎక్స్ ఆఫీషియో సభ్యుల మద్దతుతో కాంగ్రెస్ పలు మున్సిపాలిటీలను సొంతం చేసుకుంది. జనగామ, తొర్రూరు తదితర ప్రాంతాల్లో గందరగోళం వల్ల ఎన్నికను వాయిదా వేశారు. ఇకపోతే అధికార కాంగ్రెస్ పార్టీ అన్నిచోట్లా ఆధిక్యం ప్రదర్శించింది. హంగ్ ఏర్పడిన చోట్ల పైచేయి సాధించింది. సిఎం రేంవత్ ఆదేశాలతో కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. నిజామబాద్ కార్పోరేషన్ను కైవసం చేసుకుంది. మొత్తం ఏడు మున్సిపల్ కార్పొరేషన్లకు సోమవారం మేయర్, డిప్యూటీ మేయర్ల ఎన్నిక జరిగింది. మెజార్టీ ఛైర్మన్లు, వైస్ ఛర్మన్లు హస్తగతం అయ్యాయి. ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌లో పాగావేసింది. హంగ్ మున్సిపాలిటీల్లో చక్రం తిప్పిన హస్తం ఫలితాన్ని సాధించింది. ఏడు కార్పోరేషన్లలో ఐదింటిని దక్కించుకున్న కాంగ్రెస్, కొత్తగూడెంలో సిపిఐకి మద్దతు ప్రకటించింది. కరీంనగర్ పీఠంపై జెండా పాతిన బిజెపి నిజామాబాద్‌లో ఖంగు తింది. కరీంనగర్, నిజామాబాద్,రామగుండం, మహబూబ్‌నగర్, నల్లగొండ, మంచిర్యాల, కొత్తగూడెం కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లను ఎన్నుకున్నారు. ఆయా కార్పొరేషన్లలో ఎన్నికైన వారి వివరాలు మిగతా2లో...

మున్సిపల్ ఎన్నికల్లో
## ఓట్ల శాతం పెరిగింది
ఫలితాలపై బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు విశ్లేషణ



**హైదరాబాద్,ఫిబ్రవరి 16 :** తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఈ ఎన్నికల్లో పార్టీ ఓట్ల శాతం గణనీయంగా పెరిగిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఎక్కువ స్థానాల్లో బీజేపీ విజయం సాధించడం పార్టీ బలోపేతానికి సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో బీజేపీ ఎదుగుదలను అడ్డుకునేందుకు ఇతర పార్టీలు

మిగతా2లో...

పట్టణాల్లో కాంగ్రెస్‌కు
## ప్రజల భారీ మద్దతు
● ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజల తీర్పు ● రాజకీయాలకు అతీతంగా మధిర అభివృద్ది ● మధిరలో మీడియాతో డిప్యూటి సిఎం భట్టి




**ఖమ్మం,ఫిబ్రవరి 16 :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘనవిజయంపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పట్టణాల్లో కాంగ్రెస్‌కు ఈ స్థాయిలో ప్రజలు పట్టం కట్టడం చారిత్రాత్మకమని ఆయన అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమం , ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే ప్రజలు ఈ తీర్పు ఇచ్చారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 90 నుంచి 95 మున్సిపాలి టీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. మిగతా2లో...

## కరీంనగర్‌పై బిజెపి జెండా
● మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఎన్నిక ● డిప్యూటి మేయర్‌గాసునీల్ రావు ఎంపిక ● బిజెపికి లాభించిన బిఆర్ఎస్ తటస్థ వైఖరి




**కరీంనగర్,ఫిబ్రవరి 16 :** తీవ్ర ఉత్కంఠ రేపిన కరీంనగర్ కార్పొరేషన్‌ను భాజపా దక్కించు కుంది. మేయర్ పీఠం దక్కిం చుకు నేందుకు కాంగ్రెస్ వేసిన పాచిక పారలేదు. దీంతో కరీంనగర్ పట్టణ మేయర్‌గా ఆ పార్టీకి చెందిన కొలగాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. 34 మంది కార్పొరేటర్ల మద్దతుతో మేయర్ పీఠాన్ని కమలదళం కైవసం చేసుకుంది. డిప్యూటీ మేయర్‌గా అదే పార్టీకి చెందిన సునీల్‌రావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ప్రకటించారు. మేయర్ పీఠాన్ని దక్కించుకో వడంలో కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యూహాత్మ కంగా వ్యవహరించారు. కరీంనగర్ కార్పొరేష న్‌లో భాజపా అత్యధికంగా 30 స్థానాల్లో గెలిచి నప్పటికీ మ్యాజిక్ సంఖ్యను చేరుకొని పీఠాన్ని కైవసం చేసుకుంటుందా.. అనే విషయంలో సందిగ్ధత కొనసాగింది. ఎట్టి పరిస్థితుల్లో మేయర్ పీఠాన్ని దక్కించుకుంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ మిగతా2లో...

## కోతినారు చెరువు బాగుపడేనా..?


4లో

అసైన్డ్ భూముల్లో ఇటుక బట్టీలా.?
నిర్వాహకులపై కేసులు ఉండవా.

బొల్లారంలో
## ప్రభుత్వ భూమి కబ్జా
242, 243 లో బోర్డు మాయం.

కబ్జా చేసిన వారిపై కేసులు ఉండవా..?


5లో

సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మండలం పరిధిలో ఉన్న బొల్లారం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్లు 242, 243లో ఉన్న సుమారు 35 గుంటల ప్రభుత్వ భూమి ని కొందరు వారి గుప్పెట్లోకి తీసుకున్నారని స్పష్టమవుతుంది

# గందరగోళంగా మున్సిపల్ ఛైర్మన్ల ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

ఈ విధంగా ఉన్నాయి. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుంది. మేయర్: కొలగాని శ్రీనివాస్ (బీజేపీ),డిప్యూటీ మేయర్: వై.సునీల్ రావు (బీజేపీ) ఎన్నియ్యారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్: ఉమారాణి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్మాతాహిన్ (ఏఐఎంఐఎం) ఎన్నికయ్యారు. ఇక్కడ ఎంఐఎం మద్దతుతో నిజామాబాద్‌పై పాగా వేశారు. నిజానికి బిజెపి మెజార్టీ సీట్లు సంపాదించిన లాభం లేకుండా పోయింది. రామగుండం కార్పొరేషన్‌లో మేయర్: మహంకాళి స్వామి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: పాతిపల్లి ఎల్లయ్య (కాంగ్రెస్)లు ఎన్నియ్యారు. నల్గొండ కార్పొరేషన్ మేయర్: ముర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: మహమ్మద్ అష్రఫ్ అలీ అమర్ (ఏఐఎంఐఎం)లు ఎన్నికయ్యారు. మంచిర్యాల కార్పొరేషన్ మేయర్: ధరణి మధుకర్ (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: సల్ల రమ్య మహేశ్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్: మూడ్ గణేలిశ్ (సీపీఐ)డిప్యూటీ మేయర్: సిరిపురపు లలిత కుమారీ (కాంగ్రెస్) ఎన్నికలయ్యారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులుపై సీపీఐ, కాంగ్రెస్ ఒప్పందం చేసుకున్నాయి. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్గా గుమల్ మమత (కాంగ్రెస్), డిప్యూటీ మేయర్: ఎం సురేందర్ రెడ్డి (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇకపోతే హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్‌ఎన్నికలు వాయిదా పడ్డాయి. పలుచోట్ల బీఆర్‌ఎస్, బీజేపీ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానికి గైర్హాజరయ్యారు. దీంతో కోరం లేక పాలకమండలి ఎన్నికను వాయిదావేస్తున్న ట్లు అధికారులు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, ఇంద్రేశం, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇల్లందు, జనగామ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి, ఇబ్రహీం పట్నం, ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ బల్దియాలో చైర్మన్, వైస్ చైర్మనేపేర్లు ఇంకా ఖరారు కాలేదు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోరం లేకపోవడంతో వాయిదా పడింది. 12 మంది కౌన్సిలర్లకు గాను కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు, ఒక్క ఇండి పెండెంట్ కౌన్సిలర్ మాత్రమే సమావేశానికి హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. మిగతా నలుగురు బీజేపీ సభ్యులు, నలుగురు బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు గైరాజరయ్యారు. దీంతో కోరం లేక ఎన్నికలు వాయిదా వేశారు. బీజేపి, బీఆర్‌ఎస్ ల మధ్య జరిగిన మంతనాలు సయోధ్య కుదరలేదని తెలుస్తోంది.

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్‌ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయంలోకి దూసుకెళ్లేందుకు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, సీపీఐ శ్రేణులు ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో సుమారు రెండు గంటలు సేపు అక్కడ గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ఉదయం 10.30గంటలు కు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవాల్సిన కౌన్సిలర్లు..12.00 గంటల వరకు కూడా ఎవరు రాలేదు. దీంతో కోరం లేకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మందమర్రి తహసీల్దార్, ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతులకు ప్రభుత్వం తీపి కబురు

- సన్నవడ్ల బకాయిలు రూ.514.36 కోట్లు విడుదల

**హైదరాబాద్,ఫిబ్రవరి 16** : ధాన్యం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ఖరీఫ్‌లో సన్న వడ్లు కొనుగోలుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను క్లియర్ చేస్తూ రూ.514.36 కోట్ల నిధులను విడుదల చేసింది. క్వింటల్‌కు రూ.500 చొప్పున బోనస్ రూపంలో రైతుల ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. దీని ద్వారా సుమారు 2.17 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మొత్తం 1,939.58 కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లించింది. రాష్ట్రంలో సన్న బియ్యం సాగును ప్రోత్సహించడం, రైతులకు మెరుగైన గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రాధాన్యంగా .. ధాన్యం కొనుగోళ్లు, బోనస్ చెల్లింపులు, ఎమ్ఎస్‌పీతో పాటు అదనపు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది.

ఈ నిధుల విడుదలతో పెండింగ్ బకాయిలు దాదాపు పూర్తిగా క్లియర్ అయ్యే అవకాశం ఉంది. రైతులు తమ బ్యాంక్ ఖాతాలను చెక్ చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత కొనుగోలు కేంద్రాలు, సివిల్ సప్లైస్ శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు. పెండింగ్ బకాయిలు విడుదలతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కరీంనగర్‌పై బిజెపి జెండా

(మొదటి పేజీ తరువాయి)

రెండ్రోజుల క్రితం ధీమా వ్యక్తం చేసినా ఆదివారం చోటుచేసుకున్న పరిణామాలు ఆసక్తిని రేపాయి. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్(ఏఐఎఫ్‌బీ) సభ్యులు, స్వతంత్రులు కలిసి ఎలాగైనా కార్పొరేషన్‌ను తమకు అనుకూలంగా మలచుకోవాలనే విధంగా చక్రం తిప్పారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్టులో వేర్వేరుగా క్యాంపులు నిర్వహించారు. మేయర్ పదవి కోసం ఇరువర్గాలు భాజపా, కాంగ్రెస్ మధ్య సంఖ్యాపరంగా దోబూచులాట కొనసాగింది. చివరికి మేయర్ పీఠాన్ని భాజపా దక్కించుకోవడంతో ఉత్కంఠకు తెరపడింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థికి 21 మంది కార్పొరేటర్లు మద్దతు పలికారు. బీఆర్‌ఎస్ తటస్థంగా వ్యవహరించింది. బీఆర్‌ఎస్ ఎటువైపు మొగ్గు చూపకుండా తటస్థంగా ఉండటంతో, బీజేపీ అభ్యర్థి 34 ఓట్లతో విజయం సాధించారు. దీంతో మొదటి సారి కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీ దక్కించుకుంది.

ఇటీవలి మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం 66 డివిజన్లు ఉండగా.. బీజేపీ 30 స్థానాలు గెలుచుకోగా, కాంగ్రెస్ 14 స్థానాలు, బీఆర్‌ఎస్ 9 స్థానాలు, స్వతం త్రులు 8 స్థానాలు, ఎంఐఎం 3 సీట్లు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రెండు స్థానాల్లో విజయం సాధించాయి. ఇక్కడ ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ లభించక పోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలతో హంగ్ నెలకొన్నప్పటికీ.. స్వంతంత్రులు, ఇతరుల అభ్యర్థులతో బీజేపీ మేయర్ పదవిని దక్కించుకుంది.

## 105 మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

**హైదరాబాద్,ఫిబ్రవరి 16** :తెలంగాణ వ్యాప్తంగా 105 మున్సిపాలిటీల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తయింది. మరో 11 మున్సిపాలిటీల్లో ఛైర్మన్ల ఎన్నిక వాయిదా పడింది. ఎన్నిక జరిగిన 105 మున్సిపాలిటీల్లో 84 కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. 17 బీఆర్‌ఎస్ చేజిక్కించుకుంది. ఒక స్థానంలో భాజపా విజయం సాధించింది. మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. మొత్తం 116 మున్సిపాలిటీలకు ఈ నెల 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఫలితాల సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజార్టీ కనబరచగా.. 36 స్థానాల్లో హంగ్ పరిస్థితి ఏర్పడింది. కాగా, వివిధ పార్టీల మధ్య పొత్తులు, స్వతంత్ర అభ్యర్థులమద్దతుతోకొన్నిమున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్లు ఎన్నికయ్యారు.

## సిఎం చంద్రబాబుతో తుమ్మల భేటీ



**అమరావతి,ఫిబ్రవరి 16** : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం అమరావతిలో సమావేశం అయ్యారు. ఈభేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా పునర్విభజనలో ఆంధ్రాలో కలిసిన 5 గ్రామపంచాయతీలను తిరిగి తెలంగాణలో కలపడానికి సహకరించాలని మంత్రి తుమ్మల కోరారు. తిరుమలలో తెలంగాణకి 5 ఎకరాల స్థలం కేటాయించాలని సీఎం చంద్రబాబుని తుమ్మల కోరారు. ఖమ్మంలో టీటీడీ దేవస్థానం నిర్మాణానికి సహకరించాలని సీఎం చంద్రబాబును మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా పెద్దవాగు మరమ్మత్తుల కోసం అయ్యే ఖర్చులో 85శాతం నిధులను విడుదల చేయాలని అభ్యర్థించారు. అదేవిధంగా సత్తుపల్లి, కొవ్వూరు రైల్వేలైన్, పెనుబల్లి, అమరావతి రైల్వేలైన్ నిర్మాణానికి కృషి చేయాలని విన్నవించారు. భద్రాచలం ముంపు బారిన పడకుండా నిర్మించిన కరకట్టకి సంబంధించి.. ఏపీలో కలిసిన భాగానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని మంత్రి తుమ్మల కోరారు.

## పట్టణాల్లో కాంగ్రెస్‌కు ప్రజల భారీ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

కేవలం గ్రామాల్లోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా కాంగ్రెస్ అత్యంత బలంగా ఉందని ఈ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పట్టణ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం చేసిన కృషికి ఇది నిదర్శనమని ఆయన కొనియాడారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఏకపక్షంగా గెలిపించిన ఓటర్లకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, ప్రభుత్వం మరింత బాధ్యతగా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి, పట్టణ ప్రజల రుణం తీర్చుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఇందుకోసం పారిశ్రామికీకరణ, మౌలిక వసతుల కల్పన , ఉద్యోగాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా 'డెవలప్మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. 'నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్ అనే నినాదంతో ముందుకు సాగుతామని, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఇక శరవేగంగా నిజామాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుందని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. నిజామాబాద్ నగర మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకోవడం అభివృద్ధికి సంకేతమని అన్నారు. మూడు ఓట్ల తేడాతో మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను కాంగ్రెస్ పార్టీ గెల్చుకుందన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్ నగర పాలక సంస్థలో బీజేపీ 28 సీట్లు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 17, ఎంఐఎం 14, బీఆర్‌ఎస్ పార్టీ 1 గెలుచుకున్నాయి. నగర మేయర్ పీఠం దక్కాలంటే.. మ్యాజిక్ ఫిగర్ 31 రావాల్సి ఉంటుంది. అంటే.. మ్యాజిక్ ఫిగర్‌కు మూడు అడుగుల దూరంలో బీజేపీ నిలిచిపోయింది. అలాంటి వేళ అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఎంఐఎంను తమ దారికి తెచ్చుకున్నారు. అలాగే బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన ఒక అభ్యర్థి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. దాంతో నిజామాబాద్ మేయర్ పీఠం కాంగ్రెస్ పార్టీ ఖాతాలో పడింది. దాంతో నగర మేయర్‌గా ఉమారాణి పేరును ఖరారు చేశారు. అయితే బీజేపీని ఓడించేందుకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఒకటయ్యాయని ఎంపి ధర్మపురి అర్వింద్ మండిపడ్డారు కాళేశ్వరం, ఈ కార్ రేసింగ్ తదితర కేసుల్లో బీఆర్‌ఎస్ పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్‌లను సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కాపాడుతున్నారో ఈ రోజు అర్థమైందమన్నారు. ఇందూరులో బీజేపీని ఓడించడానికి అనైతిక పొత్తుకు శ్రీకారం చుట్టారంటూ వారిపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నిప్పులు చెరిగారు. బీజేపీ ఓటమిలో కాంగ్రెస్ రంగు పూసుకుని తిరిగే పోలీసుల హస్తం కూడా ఉందని ఈ సందర్భంగా ఆరోపించారు. ఈ ఐదేళ్ల పదవి పూర్తయ్యే లోపు ఈ ఫలితాన్ని రివర్స్ చేసి చూపిస్తామని ఆయన శపథం చేశారు. అయితే ఈ మున్సిపల్ ఎన్నికల్లో నైతిక విజయం తమదేనని ప్రకటించారు. ఈ టర్మ్ అయ్యేలోపు కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ఎంపీ

## ఏఐ సమ్మిట్‌కు భారత్ వేదిక కావడం గర్వకారణం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16** : దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు. సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల ఎకోసిస్టమ్‌ను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

## బిల్‌గేట్స్‌కు ఆహ్వానం పలకడం ఆనందం

**అమరావతి,ఫిబ్రవరి 16** : గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. బిల్ గేట్స్‌కు అమరావతి హృదయపూర్వక స్వాగతం పలుకుతోందని ఆయన పేర్కొన్నారు. గన్నవరం విమానాశ్రయంలో బిల్ గేట్స్‌ను సహచర మంత్రులతో కలిసి సాదరంగా స్వాగతించడం ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తో ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సాంకేతిక ఆధారిత పరిపాలన రంగాల్లో భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సచివాలయంలో చర్చిస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ప్రజలకు పటిష్టమైన, అత్యంత ప్రభావం కలిగించే పరిష్కారాలను అందించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో సన్నిహితంగా పనిచేయడానికి ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోందని మంత్రి లోకేశ్ తెలిపారు. గన్నవరం ఎయిర్‌పోర్టులో సహచర మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్‌లతో కలిసి బిల్ గేట్స్‌ను మంత్రి లోకేశ్ స్వాగతించారు.

## శబరిమల తదితర ప్రాంతాల్లో మహిళలకు ప్రవేశం

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. ఈ అంశంపై విచారణ చేపట్టేందుకు 9 మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించింది. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టడానికి ఏప్రిల్ 7 నుంచి ఏప్రిల్ 22 వరకు రెండు వారాల సమయం కేటాయిస్తున్నట్లు అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఈ అంశంపై ఏప్రిల్ 7న ఉదయం 10.30 గంటలకు విచారణ ప్రారంభమవుతుందని తెలిపింది. శబరిమలతో పాటు దర్గాలు, మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశం, ఇతర మతస్థుల్ని పెళ్లాడే పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవడం వంటి అంశాల పైనా విచారణ జరపనుంది. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటుచేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో ఓట్ల శాతం పెరిగింది

(మొదటి పేజీ తరువాయి)

అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని రామచందర్ రావు అన్నారు. భైంసాలో బీజేపీ విజయం సాధించకుండా చేయాలని చాలా ప్రయత్నాలు జరిగాయని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 15 మున్సిపాలిటీల్లో బీజేపీ గట్టిపోటీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ది రాష్ట్రంలో బీజేపీ ప్రభావం పెరుగుతున్నదానికి నిదర్శనమని రామచందర్ రావు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తెలంగాణ బీజేపీకి ఉత్సాహాన్ని నింపాయని రామచందర్ రావు పేర్కొన్నారు.

# నేటి నుంచి హైటెక్స్ వేదికగా బయో ఏషియా సదస్సు

- రెండ్రోజుల పాటు జరుగనున్న అంతర్జాతీయ సదస్సు
- సదస్సును ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,ఫిబ్రవరి 16** : తెలంగాణ ప్రభుత్వం ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 23వ బయో ఏషియా 2026 అంతర్జాతీయ సదస్సు ఫిబ్రవరి 17 మంగళవారం నుండి భాగ్యనగరంలో అట్టహాసంగా ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.ఈ ఏడాది సదస్సును 'టెక్‌బయో అన్‌లీష్డ్ ఏఐ, ఆటోమేషన్, జీవశాస్త్ర రంగంలో వస్తున్న విప్లవాత్మక పరిణామాలు' అనే ప్రధాన ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఆటోమేషన్ వంటివి లైఫ్ సైన్సెస్ , హెల్త్‌కేర్ రంగాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయనే అంశాలపై ఈ సదస్సులో లోతైన చర్చలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా అంతర్జాతీయ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, అనంతరం సదస్సును ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సదస్సులో పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో పాటు అంతర్జాతీయ స్థాయి నిపుణులు పాల్గొంటారు. పెన్సిల్వేనియా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసన్ ప్రొఫెసర్ ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్, అమ్జెన్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ హోవర్డ్ వై చాంగ్ పాల్గొననున్నారు. వీరితో పాటు 50కి పైగా దేశాల నుండి సుమారు 4,000 మంది ప్రతినిధులు, శాస్త్రవేత్తలు , ఫార్మా దిగ్గజాలు ఈ వేదికపై తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన అనేక కీలక అంశాలతో పాటు నెక్స్ట్ జనరేషన్ బయోలాజిక్స్.. ఔషధ తయారీలో వస్తున్న నూతన మార్పులు. ఏఐ / డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్.. డేటా అనలిటిక్స్ , ఏఐ సాయంతో రోగ నిర్ధారణ, చికిత్స. తెలంగాణ రైజింగ్ 2047.. 2047 నాటికి తెలంగాణను వరల్డ్-క్లాస్ లైఫ్ సైన్సెస్ ఎకోసిస్టమ్‌గా మార్చే రోడ్‌మ్యాప్. ఆర్ / డీ (పరిశోధన).. గ్లోబల్ హెల్త్ ఇంపాక్ట్ , కొత్త వ్యాధుల చికిత్సకు అవసరమైన మౌలిక వసతులు వంటి వాటిపై చర్చాగోష్టులు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా హైదరాబాద్ నగరం ప్రపంచ లైఫ్ సైన్సెస్ మ్యాప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోనుంది. లైఫ్ సైన్సెస్ రంగంలో సుమారు 9,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, 175కి పైగా ప్రదర్శనకారులు ఈ సదస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేశంలోనే అతిపెద్ద 'టెక్‌బయో' హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ సదస్సు రూపుదిద్దుకుంది.

# జర్నలిస్ట్ రాజు గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బాదం ప్రవీణ్



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ మునిగాల రాజు గౌడ్ తల్లి మల్లమ్మ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. కాగా, ఈ విషయం తెలుసుకున్న రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ సోమవారం వెంకటాపూర్ గ్రామానికి చేరుకొని మల్లమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జర్నలిస్ట్ రాజ గౌడును కలిసి పరామర్శించడంతోపాటు మల్లమ్మ మృతికి గల కారణాలను బాదం ప్రవీణ్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో బాదం ప్రవీణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు తడుక సుమన్ గౌడ్, సురేష్ గౌడ్,తదితరులు ఉన్నారు.

# నాకు అన్యాయం జరిగింది మామయ్య



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( పీపుల్స్ న్యూస్)** నాకు అన్యాయం జరిగింది మామయ్య! అంటూ దివంగత డిసిసి అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి కోడలు కౌన్సిలర్ స్వాతి ఆయన ఫోటో వద్ద ఆరోదిస్తున్న వీడియో వైరల్ గా మారింది ములుగు మున్సిపాలిటీ తొలి చైర్మన్గా నల్లెల కుటుంబానికి అవకాశం వస్తుందని అనుమానాలు కాంగ్రెస్ కార్యకర్తలు భావించారు కానీ కాంగ్రెస్ ములుగు పట్టణ అధ్యక్షుడు బిక్షపతి సతీమణి చంద్రకళకు అవకాశం దక్కింది దీంతో నల్లెల అభిమానులు నిరాశ చెందారు

# కన్నాయిగూడెం మాజీ జెడ్ పీ టి సి నామా కరంచంద్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా.!



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)** వ్యక్తిగత కారణాలతో కాంగ్రెస్ పార్టీకి, క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా ప్రకటించారు.! గత 7సం,,లుగా నన్ను ఆదరించిన మంత్రి కి, జిల్లా అధ్యక్షులకి, జిల్లా, మండల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు.! అలాగే నేను ఏ పార్టీలోకి వెళ్ళే ఉద్దేశం లేదు అని ప్రకటించారు..!!


# నల్లెల కుటుంబానికి మొండి చేయి!



**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 ( పీపుల్స్ న్యూస్)**కాంగ్రెస్ ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు దివంగత నల్లెల కుమార్ స్వామి కుటుంబానికి కాంగ్రెస్ మొండిచేయి చూపింది కుమార్ స్వామి కోడలు స్వాతి భరత్ కుమార్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎనిమిదో వార్డు నుంచి గెలుపొందారు చైర్మన్ పీఠం నల్లెల కుటుంబానికి వర్తిస్తుందని అంత భావించారు చివరి నిమిషంలో ఆరో వార్డు అభ్యర్థి చంద్రకళ చైర్పర్సన్ గా ఎంపికయ్యారు పంచాయతీ సర్పంచిగా ఎంపీపీగా నల్లెల సేవలందించారు

# ఎమ్మెల్యే లెటర్ తిరస్కరిస్తారా : టిఆర్ఎస్ నేత బాలరాజు.



K.P. Vivekanand B.E.,
Member of Legislative Assembly
Whip - BRSLP
Quthbullapur Constituency - 45.
Medchal - Malkajgiri Dist.
Telangana State Assembly.

Off.: 6-46, Beside Narayana School, HMT Road, Chintal, Hyd, TS - 500 054.
Res.: # 4-1-83, Quthbullapur, Near HMT, Hyd, TS - 500 054.
Mobile: +91 97011 44144
E-mail: kpvivekanand.mlaqpur@gmail.com

To,
The Deputy Commissioner,
Gajulramaram Circle -57,
HYDERABAD.

Date: 13.02.2026.

Sub: Request for Arrangements on the Occasion of Sri Mallikarjuna Swamy Jathara at Mettukaniguda, Rajiv Gandhi Nagar, 293-Suraram Division, Gajularamaram Circle-57, Quthbullapur Zone – Reg.

Dear Sir,

I would like to bring to your kind notice that the Sri Mallikarjuna Swamy Jathara is scheduled to be held at Mettukaniguda, Rajiv Gandhi Nagar, from 21.02.2026 to 24.02.2026.

As a large number of devotees are expected to participate in the celebrations, necessary civic arrangements are required to ensure the smooth, peaceful, and grand conduct of the Jathara. In this regard, I request you to kindly make arrangements for the following:


- Provision of adequate lighting
- Laying of gravel where required
- Supply of safe drinking water
- Sanitation and cleanliness maintenance
- Ground leveling at the venue

I therefore request you to kindly take necessary action at the earliest and arrange the above facilities in the interest of public convenience and safety.

Thanking you.

Yours faithfully,
K. P. VIVEKANAND

Copy to:
1. The DEE – Electrical, Gajularamaram Circle-57, Quthbullapur Zone.
2. The General Manager, HMWS&SB, Division-XII.



**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మెట్ కాన్గూడ లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 22వ తేదీన జాతర ఉందని దీనికి సంబంధించి ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే లెటర్ పై వారి అభ్యర్థనను డిప్యూటీ కమిషనర్ కు ఇచ్చేందుకు ప్రయత్నించగా ఆయన ఎమ్మెల్యే లెటర్ చెల్లదంటూ ఆలయ కమిటీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తారని సభ్యులు పేర్కొంటున్నారు. నియోజకవర్గ ప్రథమ పౌరుడు ఇచ్చిన లెటర్ కు విలువ లేకపోతే.. ఇక సమస్యలను ఎలా పరిష్కరిస్తారని బస్తి కాలనీ పెద్దలు మండిపడుతున్నారు. లెటర్ ఏదైనా.. అందులో ఉండే విషయం మాత్రం భక్తులకు, స్థానిక ప్రజలకు సంబంధించిందే కదా అని చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా డిప్యూటీ కమిషనర్ ఇలా ఎమ్మెల్యే ఇచ్చిన లెటర్ ను తిరస్కరించడం మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు

# ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ



**వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఎన్నిక. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నిక నిర్వహించిన అధీకృత అధికారి ములుగు పురపాలక సంఘం రాజస్వ మండల అధికారి ఎన్. వెంకటేష్.**





**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16,(పీపుల్స్ న్యూస్)**సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు 20 మంది కౌన్సిలర్ లతో ఆర్డీవో వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. 06 వ వార్డు కౌన్సిలర్ ములుగు మున్సిపాలిటీ చైర్మన్ గా చింతనిప్పుల చంద్ర కళ, 14 వ వార్డు కౌన్సిలర్ వైస్ చైర్మన్ గా ఆసియా షాహిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎక్స్ అఫిషియో మెంబర్ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ పర్యవేక్షించారు.

# పార్టీ ప్రయోజనాలే ప్రాధాన్యం

**చింత నిప్పుల చంద్రకళ బిక్షపతిని వరించిన పీఠం**
**వెన్నుపోటు రాజకీయాలు సహించము**
**ములుగులో మంత్రి సీతక్క హెచ్చరిక**
**నల్లెల భరత్ కుమార్ కు ఎంతో భవిష్యత్తు ఉంది**
**ఎన్నో మంచి అవకాశాలు వస్తాయి**
**ములుగు మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్ల సన్మాన సభలో స్పష్టం చేసిన మంత్రి సీతక్క**









**ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)**ములుగు మున్సిపాలిటీ నూతన చైర్పర్సన్గా ఎన్నికైన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి సన్మాన కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. కాంగ్రెస్ తరపున గెలిచిన కౌన్సిలర్లందరినీ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి సీతక్క ప్రసంగించారు.ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి మున్సిపల్ చైర్పర్సన్గా చింతనిప్పుల చంద్రకళ బిక్షపతిని ఎన్నుకున్నామని చెప్పారు. ప్రతి ఒక్కరికీ చైర్పర్సన్ కావాలనే ఆశ ఉంటుంది కానీ అవకాశం ఒక్కరికి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. సీనియర్ అనుభవం కలిగిన నాయకుడిగా, ములుగు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సేవలందిస్తున్న చింతనిప్పుల బిక్షపతికి ఈ అవకాశం కల్పించామని తెలిపారు. గతంలో ఎన్నో ఒత్తిడులు వచ్చినప్పటికీ పార్టీ మారకుండా నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. ఆయనలో చిత్తశుద్ధి, కమిట్మెంట్ ఉన్నాయని, పార్టీ కార్యకర్తల అభీష్టం మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ములుగు మున్సిపాలిటీ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు బిక్షపతి అని అన్నారు.అవకాశం రానివారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో మంచి అవకాశాలు అందరికీ వస్తాయని భరోసా ఇచ్చారు. తనకు ఎవరూ ఎక్కువ కాదు, తక్కువ కాదు---అందరూ సమానమని మంత్రి స్పష్టం చేశారు.ములుగు మున్సిపాలిటీలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోవడానికి వెన్నుపోటు రాజకీయాలే కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీలో ఉండి మోసం చేయడం క్షమించరాని నేరమని, అలాంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు. ఎవరు వెన్నుపోటు రాజకీయాలు చేశారో తమకు తెలుసని, పద్ధతి మార్చుకోవాలని ఇది చివరి హెచ్చరిక అని అన్నారు.ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లెల కుమార్ను అన్నలాంటివారని పేర్కొంటూ, ఆయన కుమారుడు నల్లెల భరత్కు ఇంకా వయసు ఉందని, భవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. తమను ఓడించేందుకు రియల్ ఎస్టేట్ మాఫియా కోట్లు కుమ్మరించినప్పటికీ ప్రజలు కాంగ్రెస్కే పట్టం కట్టారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అన్ని అంశాలను ఆలోచించి, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా బిక్షపతికి అవకాశం ఇచ్చామని తెలిపారు. అన్ని ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే విజయం ఖాయం అని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు.

# ఎన్ హెచ్ ఆక్రమణ

**రోడ్డు స్థలం ఆక్రమిస్తూ**
**బంక్లోకి దారి నిర్మాణం**
**రహదారి పక్కన ఏర్పాటు చేసిన ఐరన్ రాడ్ల తొలగింపు**
**నిబంధనలకు విరుద్ధంగా సిమెంట్ వాల్ నిర్మాణం**
**ప్రమాదాల ముప్పు ఉందని వాహనదారుల ఆందోళన**
**అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు**
**అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ప్రజల డిమాండ్**



**ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16( పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా ఏటూరునాగారం జంక్షన్ నుంచి ముళ్లకట్ట వైపు వెళ్లే జాతీయ రహదారి సంఖ్య 163పై పెట్రోల్ బంక్ నిర్వాహకుడు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.జాతీయ రహదారికి సంబంధించిన స్థలాన్ని ఆక్రమిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు, వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన ఐరన్ రాడ్లను తొలగించి, రహదారి పరిధిలోని స్థలాన్ని ఆక్రమిస్తూ పెట్రోల్ బంక్ నిర్వాహకుడు సిమెంట్ వాల్ నిర్మిస్తున్నట్లు సమాచారం. రహదారి భద్రత కోసం ఏర్పాటు చేసిన పరిరక్షణ ఏర్పాట్లను తొలగించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. రహదారి విస్తరణ, భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా చేపడుతున్న ఈ నిర్మాణాలు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశముందని వాహనదారులు హెచ్చరిస్తున్నారు.స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ నిర్మాణాలు పూర్తిగా అక్రమంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంలో కొంతమంది అధికారుల నిర్లక్ష్యం లేదా సహకారం ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం

**ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం**
**రామప్ప సరసన కోటగుళ్ళకు స్థానం**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**కోటగుళ్ల 20 ఏళ్ల ప్రస్థానంపై పుస్తకం ఆవిష్కరణ**









**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)**గణపురం మండల కేంద్రంలోని కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోటగుళ్లను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా ఆహ్వానించారు. స్వామివారికి పూజలు నిర్వహించిన అనంతరం శివపార్వతుల కల్యాణోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గంగాధర్ నాగరాజులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో జాగరణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని కోటగుళ్ల 20 ఏళ్ల ప్రస్థానంపై ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు పావన రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్ రచించిన పుస్తకాన్ని వేదికపై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కోటగుళ్ల అభివృద్ధికి రెండు కోట్లు కేటాయించామని రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి మరో 50 కోట్లు మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపించామని అన్నారు. ఆలయ విశిష్టత నిర్వహణపై పుస్తకాన్ని ప్రచురించిన ఏవి ఎల్ ఎన్ రావు దంపతులను రచించిన సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పోషకులు నిర్వాహకులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, మాజీ సర్పంచ్ దూడపాక శంకర్, బోనాల రాజమౌళి,ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్,ఎస్.కె జానీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి పాషా,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలయ్య నగర్ లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**కుత్బుల్లాపూర్, పీపుల్స్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ అరుణాచలేశ్వర ఆలయం మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి కళ్యాణం ,పల్లకి సేవ నిర్వహించారు. బాలయ్య నగర్ లో వెలసిన అరుణాచలేశ్వర ఆలయం నుండి మహాదేవపురం చౌరస్తా వరకు మహాదేవపురం చౌరస్తా నుండి అరుణాచలేశ్వర ఆలయం వరకు పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ నాగేష్ పి గంగయ్య ఈ పార్వతి సునీల్ కుమార్ వర్మ సిహెచ్ సాయిలు గంగారం చిన్న తదితరులు పాల్గొనడం జరిగింది

# చంద్రమ్మ కాలనీ లో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన







**పోలవరం, ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్) :** జీలుగుమిల్లి మండలం చంద్రమ్మ కాలనీ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ అందిస్తున్న సేవలపై సమగ్రంగా పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలకు అందుతున్న సేవలు, హాజరు నమోదులు, స్టాక్ రిజిస్టర్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని స్వయంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా చిన్నారులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అందిస్తున్న భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, పిల్లల ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. గర్భిణీలు, బాలింతలు సమయానికి పోషకాహారం తీసుకోవడం అత్యంత అవసరమని తెలియజేశారు. కేంద్రంలో తాగునీరు, శుభ్రత, మరుగుదొడ్లు, వంటగది నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మత్తులు, సామగ్రి కొరత ఉంటే వెంటనే నివేదించాలని తెలిపారు. ప్రభుత్వం చిన్నారుల పోషణ, మహిళల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామ స్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి కేంద్రం సమర్థవంతంగా పనిచేసేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ల్యాప్ టాప్‌ల చోరీ చేదన

**ముగ్గురి అరెస్ట్..60 ల్యాప్ టాప్ లు స్వాధీనం.**




**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, (పీపుల్స్ న్యూస్) :** యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని సీఆర్ రావు ఎఐఎమ్ఎస్ ప్రాంగణంలో జరిగిన 60 ల్యాప్‌టాప్‌ల దొంగతనం కేసును గచ్చిబౌలిపోలీసులు ఛేదించారు. ఘటనలో ముగ్గురు నిందితులను అరెస్టు చేసి మొత్తం దొంగిలించిన 60 ల్యాప్‌టాప్‌ల ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి ఇన్ స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం..... కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన రెగుల చంద్ర శేఖర్ (30), అలాగే బీటెక్ చదువుతున్న విద్యార్థులు చెరుకూరి సాయి చరణ్ (19), అశ్విన్ రావు (19) లు రాత్రి సమయంలో అక్రమంగా ప్రాంగణంలోకి ప్రవేశించి 60 ల్యాప్‌టాప్‌లను అపహరించారు. ఈ నెల 9న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో బిఎన్ఎస్ సెక్షన్లు 331(4), 305(ఎ) కింద కేసు నమోదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలతో నిందితులను నిందితులు కేసు నమోదు చేసిన పోలీసులు ఆదివారం గౌలిదొడ్డి ప్రాంతంలోని నెక్స్ జెన్ హాస్టల్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు నిందితుల వద్ద నుండి మొత్తం దొంగిలించిన ఆస్తిలో భాగంగా 60 ల్యాప్‌టాప్‌లు, మూడు మొబైల్ ఫోన్లు, అలాగే నేరానికి ఉపయోగించిన రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం వీరిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కేసును డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పి. నరేష్ దర్యాప్తు చేయగా, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ కె. బాలరాజు మార్గదర్శకత్వంలో, ఏసీపీ జి. వెంకట రమణ గౌడ్, అదనపు డీసీపీ ఎన్. ఉదయ్ రెడ్డి, డీసీపీ శ్రీనివాస్, పర్యవేక్షణలో విచారణ కొనసాగుతుందని పోలీసులు పేర్కొన్నారు.

# కోతినారు చెరువు బాగుపడేనా..?

**అసైన్డ్ భూముల్లో ఇటుక బట్టీలా.?**
**నిర్వాహకులపై కేసులు ఉండవా.**

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)** దుండిగల్ సర్కిల్ పరిధిలో అక్రమ ఇటుక బట్టీల నిర్వహణ స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దుండిగల్ రెవెన్యూ పరిధిలోని గాగిల్లాపూర్ కోతినారు చెరువు సమీపంలో ఉన్న అసైన్డ్ భూములను వ్యవసాయం కోసం ఉపయోగించాల్సినప్పటికీ, వాటిలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి వ్యాపారం నిర్వహిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ ఇటుక బట్టీల వల్ల పరిసర ప్రాంతాల్లో గాలి కాలుష్యం పెరిగి, పొగ మరియు ధూళి కారణంగా ప్రజలు శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు వంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సమీపంలోని కోతినారు చెరువు కూడా కాలుష్యం బారిన పడుతూ నీటి నాణ్యత దెబ్బతింటోందని వారు చెబుతున్నారు. అసైన్డ్ భూములపై ఇటుక బట్టీలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చెరువులు, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న వ్యవస్థలు కూడా స్పందించకపోవడం స్థానికుల్లో అసంతృప్తిని పెంచుతోంది.

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అక్రమ ఇటుక బట్టీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రెవెన్యూ అధికారులు పట్టించుకోరా..

దుండిగల్ రెవెన్యూ పరిధిలో నిబంధనలను పట్టించుకోకుండా కొనసాగుతున్న అక్రమ ఇటుక బట్టి స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు దారితీసింది. బట్టి నిర్వహణ కారణంగా భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోవడంతో పాటు పరిసర ప్రాంతాల్లో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి పెను ప్రమాదం ఏర్పడుతున్నట్లు నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల సమాచారం మేరకు, కొందరు స్వార్థ వ్యాపారులు అధిక లాభాల కోసం ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా ఇటుక బట్టిని నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పొగ, ధూళి కాలుష్యం వల్ల శ్వాసకోశ సమస్యలు, చర్మ వ్యాధులు వంటి




ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా, బట్టి కార్యకలాపాల కోసం అధికంగా భూగర్భ జలాలను వినియోగించడం వల్ల బోర్లు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ బట్టిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టిని తక్షణమే తరలించి పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

వ్యాపారులకు.. డబ్బులు తప్ప ఇంకేమైనా ఉందా..?

ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నవారుపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టారని ప్రజలు అడుగుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడుతూ సంపాదనే లక్ష్యంగా చేసుకొని వ్యాపారాలు చేస్తున్న వారిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. దుండిగల్ రెవెన్యూ పరిధిలోని కోతినారు చెరువు ను కాపాడి, ప్రభుత్వ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ప్రజల కోరుతున్నారు.

# అక్రమ నిర్మాణం పై చర్యలు ఎక్కడ..?

**గతంలో కూల్చిన స్లాబులు.. తిరిగి నిర్మాణం.**
**అధికారులకు ముడుపులు ముట్టాయా..!?**
**అనుమతులు వచ్చాయా.!**

**కుత్బుల్లాపూర్ : ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)**


దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట గ్రామం, డాలర్ డ్రీమ్స్ కాలనీలో అక్రమ నిర్మాణం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అనుమతులు కేవలం G+2 నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, యజమాని నిబంధనలను అతిక్రమిస్తూ అదనంగా మరో రెండు అంతస్తులు పూర్తి కమర్షియల్ గా నిర్మించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల వివరాల ప్రకారం, గతంలో ఈ అక్రమ నిర్మాణంపై సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఇది అక్రమ నిర్మాణమని రుజువు తేల్చే అనంతరం రెండు స్లాబులను పాక్షికంగా కూల్చివేశారు. అయితే కొద్ది రోజుల విరామం తర్వాత మళ్లీ పనులు ప్రారంభించి అదనపు అంతస్తులు నిర్మించడం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికే నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రాంత ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోక పోవడంతో అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం కలుగుతుందని అంటున్నారు. నిబంధనలు పాటించే వారికి అన్యాయం జరుగుతుండగా, అక్రమంగా నిర్మాణాలు చేపట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై జీహెచ్ఎంసీ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, నిర్మాణ అనుమతులను అతిక్రమించిన యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నగర అభివృద్ధి నియమావళిని కచ్చితంగా అమలు చేస్తేనే ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని ప్రజలు భావిస్తున్నారు.

బౌరంపేట పరిధిలోని డాలర్ డ్రీమ్స్ కాలనీలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపం కారణంగా కొందరు నిర్మాణదారులు నియమ నిబంధనలు పట్టించుకోకుండా భవనాలు నిర్మిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

కాలనీ రోడ్లు సన్నగా ఉండటంతో పాటు పార్కింగ్ సదుపాయాలు లేకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవుతున్నాయి. అత్యవసర సేవల వాహనాలు



OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITHOUT MORTGAGE)

To,

Sri. GORAK JAGDISH
S/o SRI.GORAK SRIHARI
HNO:8-4-370/190,RAJ NAGAR,BORABANDA,HYDERABAD-500018

| | |
|---|---|
| Application No / Permit No | 477593/DUND/0092/2025 |
| Date | 31-01-2025 |

Sir/Madam,

Sub: Dundigal Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 150.48 Sq.Mtrs (179.97 Sq.Yds) consisting of Stilt for Parking + 2 Upper Floor situated at Plot No: 5, Street/Road: DOLLAR DREAMS, Locality: DOLLAR DREAMS, Survey No: 430/PART,432/PART AND 433/PART, Bowrampet(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist). Building Permit Order- Issued - Reg

Ref:
1. Your Application No:477593/DUND/0092/2025 dated: 31-01-2025
2. G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012.
3. G.O.Ms.No.7 MA&UD, Dt.05-01-2016.
4. G.O.Ms.No. 62, MA&UD Dt. 21-03-2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri GORAK JAGDISH |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | 5 |
| 2 | Survey No | 430/PART,432/PART AND 433/PART |
| 3 | LRS APPLIED IN 2019-2020 | M/DUND/000512/2020 |
| 4 | Street | DOLLAR DREAMS |
| 5 | Village Name | Bowrampet |
| 6 | Locality | DOLLAR DREAMS |



కూడా సకాలంలో చేరలేని పరిస్థితి నెలకొంటోందని నివాసితులు చెబుతున్నారు. అదనంగా డ్రైనేజీ వ్యవస్థపై ఒత్తిడి పెరిగి మురుగునీరు రోడ్లపైకి రావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. నిర్మాణాల సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల సమీప గృహాలకు ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధూళి కాలుష్యం, శబ్ద కాలుష్యం కారణంగా వృద్ధులు, చిన్నారులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో నిర్మాణదారులు మరింత ధైర్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. వెంటనే అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని, కాలనీలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులు స్పందించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటారా అనే ప్రశ్నకు సమాధానం కోసం కాలనీ ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# జూబ్లీహిల్స్‌లో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు

**పండ్లు పంపిణీ చేసిన శ్రీనివాసరావు రాజేశ్వరి.**

**జూబ్లీ హిల్స్ : ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ వెంచర్--3 కాలనీ పార్కులో జరిగిన వేడుకలు ఎంత వైభవంగా ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములై మహాదేవుని ఆశీస్సులు పొందారు. జాగరణ కార్యక్రమంలో వాసుదేవర శర్మ, సరయు బృందం ఆలపించిన భక్తి గీతాలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులకు కళ్యాణ్ నగర్ వెంచర్ కాలనీ వాసులు, సామాజిక కార్యకర్త దాడి శ్రీనివాస్, ఆయన సతీమణి రాజేశ్వరి పండ్లు పంపిణీ చేశారు.

ఆదర్శ అనాథాశ్రమంలో పిల్లలకు పండ్లు పంపిణీ

హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ బోరబండ సారథి సొసైటీ





ప్రాంతంలో ఉన్న ఆదర్శ అనాథాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. సామాజిక సేవా భావంతో కళ్యాణ్ నగర్ నివాసితులు శ్రీనివాసరావు, ఆయన సతీమణి రాజేశ్వరి అనాథాశ్రమంలోని చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అనాథ పిల్లల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించాలని పిలుపునిచ్చారు. చిన్నారులతో మమేకమై వారి అవసరాలను తెలుసుకుని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

అనాథాశ్రమ నిర్వాహకులు వారి సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, పిల్లల సంక్షేమానికి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనాథాశ్రమ సిబ్బంది, పిల్లలు, స్థానికులు పాల్గొన్నారు.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
మంగళవారం, ఫిబ్రవరి 17, 2026



# చెన్నై పద్మది గొప్ప మనసు రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్తా: టీడీపీ ఎంపీ



చెన్నైకు చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు పద్మను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళతానన్నారు టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు . తమిళనాడు రాజధాని చెన్నైలో పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తున్న పద్మకు గత నెలలో రూ.45 లక్షల విలువ చేసే బంగారం ఉన్న బ్యాగు దొరికింది. ఆమె బంగారాన్ని చూసి షాకయ్యారు.. వెంటనే నిజాయితీగా ఆ బ్యాగును తీసుకెళ్లి పోలీసులకు అప్పగించింది.. ఆ తర్వాత యజమానికి అప్పగించారు. పద్మ నిజాయితీని అందరూ మెచ్చుకున్నారు. పద్మను సీఎం స్టాలిన్, చెన్నై మేయర్, నటుడు రజినీకాంత్ ఘనంగా సత్కరించిన సంగతి తెలిసిందే.తాజాగా ఈ ఘటనపై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ రాశారు. పద్మకు జాతీయస్థాయిలో గుర్తింపు ఇవ్వాలని రాష్ట్రపతిని కోరారు. ఆమె నిజాయితీకి కేంద్రం ఏదైనా ప్రత్యేక అవార్డుకు సిఫార్స్ చేయాలని కోరారు. అంతేకాదు తాను పద్మను త్వరలోనే రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళతానని కూడా చెప్పారు. అంతేకాదు అప్పలనాయుడు ఇటీవల పద్మతో స్వయంగా వీడియో కాల్‌లో మాట్లాడారు. 'చెత్తలో దొరికిన సుమారు 20 సవర్ల బంగారం, కిలో వెండి నగలను క్షణం ఆలస్యం చేయకుండా పోలీసులకు అప్పగించిన శుభ్రత కార్మికుడు శ్రీ దురై గారి నిజాయితీ నిజంగా అభినందనీయం. సమాజంలో ఇంకా విలువలు, నీతి జీవిస్తున్నాయనే గొప్ప సందేశాన్ని ఆయన ఇచ్చారు. ఈ ప్రేరణాత్మక ఘటనపై వెంటనే గౌరవ ప్రధానమంత్రి గారికి లేఖ రాసి, శ్రీ దురై గారి నిజాయితీకి తగిన గుర్తింపు ఇవ్వాలని, అవసరమైతే వైద్య సహాయం మరియు ఆర్థిక పరమైన మద్దతు అందించాలని వినతిపత్రం పంపించాను. నిజాయితీగా పనిచేసే ప్రతి సాధారణ పౌరుడి వెనుక ప్రభుత్వం నిలబడాలి అనే నా నమ్మకం. శ్రీ దురై గారి వంటి వ్యక్తులు మన దేశ గర్వకారణం' అంటూ వీడియోను పోస్ట్ చేశారు.'కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విజన్ డాక్యుమెంట్. రైతులకు అండగా వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట వేసిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించింది. వసతులు, ఉపాధి రంగాల్లో స్పష్టమైన ప్రణాళికలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించే బడ్జెట్ ఇదే' అని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రశంసించారు.

## యువత క్రీడల్లో రాణించేందుకు శాప్ లీగ్ గొప్ప వేదిక




**విజయవాడ, ఫిబ్రవరి16 :** యువత క్రీడల్లో రాణించేందుకు శాప్ లీగ్ గొప్ప వేదిక అని భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధూ వ్యాఖ్యానించారు. శాప్ లీగ్ మ్యాచ్‌లు ద్వారా యువతకు సువర్ణ అవకాశమని పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి శాప్ ఆధ్వర్యంలో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొత్తం 14 క్రీడలతో లీగ్ మ్యాచ్‌లు నిర్వహించడనికి ప్లాన్ చేశారు. ఇందుకు సంబంధించిన ట్రోఫీని సోమవారం విజయవాడలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీవీ సింధూ, కోనేరు హంపీ, శాప్ చైర్మన్ రవి నాయుడు, శాప్ ఎంపీ భరణి పాల్గొన్నారు. చిన్నారులతో చెస్ ఆడి సందడి చేశారు కోనేరు హంపి. ఈ సందర్భంగా పీవీ సింధూ మాట్లాడారు. శాప్ లీగ్ నిర్వహించడం వల్ల యువతలో క్రీడలపై ఆసక్తి పెరుగుతోందని తెలిపారు. స్పోర్ట్స్ అనేది ప్రతి వ్యక్తికి ముఖ్యమని చెప్పుకొచ్చారు. చాలామంది యువతి, యువకులకు శాప్ లీగ్ ఒక మంచి అవకాశమని వివరించారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పీవీ సింధూ సూచించారు.శాప్ లాంచ్ విజయవాడలో జరగడం చాలా సంతోషంగా ఉంది: కోనేరు హంపీశాప్ లీగ్ కప్ లాంచ్ విజయవాడలో జరగడం చాలా సంతోషంగా ఉందని కోనేరు హంపీ పేర్కొన్నారు. సీఎం నారా చంద్రబాబు ప్రభుత్వంలో స్పోర్ట్స్‌కి మంచి ప్రాధాన్యత ఉందని చెప్పుకొచ్చారు. శాప్ చాలా మంచి కార్యక్రమన్ని రూపొందించిందని అన్నారు. క్రీడల్లో రాణించాలనే యువతి, యువకులకు శాప్ ఒక మంచి అవకాశమని కోనేరు హంపీ తెలిపారు.శాప్ మ్యాచ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైటు:శాప్ ఎండీ భరణిశాప్ లీగ్ మ్యాచ్‌లు ఫిబ్రవరి నుంచి డిసెంబర్ వరకు జరుగుతాయని శాప్ ఎండీ భరణి వెల్లడించారు. శాప్ లీగ్ మ్యాచ్‌ల ద్వారా విద్యార్థులు స్కూల్ నుంచే క్రీడల్లో ప్రతిభ చూపే మంచి అవకాశమని చెప్పుకొచ్చారు. శాప్ మ్యాచ్‌ల ద్వారా విద్యార్థులు స్కూల్ నుంచి వారి క్రీడస్ఫూర్తిని ప్రారంభించి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లే సువర్ణ అవకాశం ఉందని వివరించారు. శాప్ మ్యాచ్‌లకు సంబంధించి ప్రతి ఒక్కటి ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో ఉంచుతున్నామని తెలిపారు. శాప్ మ్యాచ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైటు రూపొందించామని అన్నారు. ప్రతి జిల్లాలో ఆ జిల్లా క్రీడా శాఖ అధికారి ప్రర్యవేక్షణలో ఈ గేమ్స్ జరగనున్నాయని శాప్ ఎండీ భరణి పేర్కొన్నారు.

## నేడు 25వ బ్యాచ్ జాగిలాల పాసింగ్ అవుట్ పరేడ్



**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, ఫిబ్రవరి 16, (పీపుల్స్ న్యూస్) :**నేర పరిశోధనలో సరికొత్త జవజీవాలు నింపుతూ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా 25వ బ్యాచ్‌కు చెందిన 76 పోలీసు జాగిలాలు విధుల్లోకి చేరనున్నాయి. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో శిక్షణ పూర్తి చేసుకున్న ఈ జాగిలాలు మంగళవారం నిర్వహించనున్న పాసింగ్ అవుట్ పరేడ్ లో పాల్గొననున్నాయి. పాసింగ్ అవుట్ పరేడ్ ఐఐటిఎ, మొయినాబాద్ లో జరగనుంది.ఈ బ్యాచ్‌లో తెలంగాణకు చెందిన 42 జాగిలాలతో పాటు, బీహార్ సి.ఐ.డి విభాగం నుంచి 30, హైదరాబాద్ విమానాశ్రయ భద్రత కోసం సి.ఐ.ఎస్.ఎఫ్ నుంచి 4 జాగిలాలు శిక్షణ పొందడం విశేషం. వీటితో పాటు 76 మంది ప్రధాన హ్యాండ్లర్లు, 29 మంది స్పేర్ హ్యాండ్లర్లు కలిపి మొత్తం 105 మంది సిబ్బంది శిక్షణ పొందారు. శిక్షణ పొందిన జాగిలాలలో వివిధ రకాల జాతులు ఉన్నాయి. మొత్తం 76 జాగిలాలలో అత్యధికంగా 28 లాబ్రడార్, 27 జర్మన్ షెపర్డ్, 15 బెల్జియన్ మెలినోయిస్, మరియు 2 కోకర్ స్పానియల్ రకానికి చెందిన జాగిలాలు ఉన్నాయి.వాటి నైపుణ్యం ఆధారంగా మూడు ప్రధాన విభాగాలుగా విభజించి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. పేలుడు పదార్థాలను పసిగట్టేందుకు 45, మాదకద్రవ్యాల గుట్టు రట్టు చేసేందుకు 22, నిందితుల అడుగుజాడలను వెంబడించేందుకు 9 జాగిలాలను సిద్ధం చేశారు. ముఖ్యంగా బీహార్ సి.ఐ.డి విభాగం నుంచి వచ్చిన జాగిలాలలో 20 జాగిలాలను కేవలం మాదకద్రవ్యాల గుర్తింపు కోసమే కేటాయించడం గమనార్హం.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వరంగల్, రామగుండం, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మెదక్, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ వంటి జిల్లాలతో పాటు మల్కాజిగిరి కమిషనరేట్, గ్రేహౌండ్స్ విభాగాలు ఈ నూతన జాగిలాల రాకతో మరింత బలోపేతం కానున్నాయి. హైదరాబాద్‌లోని సి.ఎస్.డబ్ల్యూ విభాగానికి అత్యధికంగా 12 జాగిలాలను కేటాయించారు. శాస్త్ర సాంకేతికత ఎంత పెరిగినా, నేర పరిశోధనలో జాగిలాలకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ బ్యాచ్‌కు అత్యంత ఆధునిక పద్ధతుల్లో తర్ఫీదునిచ్చారు.

# బొల్లారంలో ప్రభుత్వ భూమి కబ్జా

### 242, 243 లో బోర్డు మాయం. కబ్జా చేసిన వారిపై కేసులు ఉండవా..?






**జిన్నారం : ఫిబ్రవరి 16 (పీపుల్స్ న్యూస్)**
సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మండలం పరిధిలో ఉన్న బొల్లారం గ్రామంలో ప్రభుత్వ భూమి కబ్జా జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్లు 242, 243లో ఉన్న సుమారు 35 గుంటల ప్రభుత్వ భూమి ని కొందరు వారి గుప్పెట్లోకి తీసుకున్నారని స్పష్టమవుతుంది. కోట్ల రూపాయల విలువ చేసే ఈ భూమి అక్రమంగా కబ్జారాయుళ్లు వారి ఆధీనంలోకి తీసుకున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని ప్రజలు విమర్శిస్తున్నారు. చెరువులు, కుంటలు ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా ఈ అంశంపై దృష్టి సారించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కబ్జాలపై కేసులు నమోదు చేయాల్సిన అధికార యంత్రాంగం మౌనంగా ఉండటమేంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురవుతూ కోట్ల విలువైన భూములు మాయమవుతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు, ఇతర శాఖలు స్పందించకపోవడం పట్ల అసంతృప్తి పెరుగుతోంది. తక్షణమే పూర్తి స్థాయి విచారణ జరిపి భూమిని తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు పేర్కొంటున్నారు.

**ప్రభుత్వ భూమి గా బోర్డు పెట్టాలి.**
బొల్లారం సర్వేనెంబర్ 242, 243 ప్రభుత్వ స్థలంలో కొందరు కబ్జారాయుళ్లు ఇటీవల అక్రమ గదులను నిర్మించడంతో అధికారులు వాటిని తొలగించారు. కానీ అక్రమంగా నిర్మించిన గదులను అధికారులు ఇటీవల తొలగించినప్పటికీ, ఆ ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన భూమి అని స్పష్టంగా తెలియజేసే సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం స్థానికుల్లో అనుమానాలకు తావిస్తోంది.అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన తర్వాత కూడా భూమి రక్షణకు అవసరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల మళ్లీ కబ్జాలకు అవకాశం కలుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసి భూమిని సంరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో కొందరు








అధికారులు కబ్జారాయుళ్లకు కొమ్ముకాస్తున్నారా? లేక అక్రమ సంపాదనకు అలవాటు పడ్డారా? అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకంగా చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, భవిష్యత్తులో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమార్కులపై కేసులు ఉండవా..**
242, 243కు చెందిన ప్రభుత్వ భూమిలో అక్రమంగా గదులు నిర్మించిన వారిపై ఇప్పటివరకు ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం ఉంది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన సంబంధిత అధికారులు మౌనం వీడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజల మాటల్లో చెప్పాలంటే, కబ్జా రాయుళ్లపై చర్యలు తీసుకోకపోవడం వలన మరికొందరు కబ్జాదారులు కూడా ధైర్యం చేసి ప్రభుత్వ స్థలాలను యథేచ్ఛగా ఆక్రమించే పరిస్థితి ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "ఇప్పుడే కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ భూములు పూర్తిగా కబ్జాలకు గురయ్యే అవకాశముంది" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.ఈ వ్యవహారంపై రెవెన్యూ , మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, అక్రమ నిర్మాణాలను తొలగించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను రక్షించడం అధికారుల బాధ్యత అని, తప్పనిసరిగా బాధ్యులపై కేసు నమోదు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# గన్నవరం విమానాశ్రయం వద్ద చక్కర్లు కొట్టిన బిల్ గేట్స్ విమానం



**విజయవాడ, ఫిబ్రవరి 16:** విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంపై బిల్ గేట్స్ ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం 15 నిమిషాలపాటు చక్కర్లు కొట్టింది. ఉదయం వేళ విజయవాడ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రన్‌వే స్పష్టంగా కనిపించలేదు. దీంతో సుమారు 15 నిమిషాలపాటు గాలిలోనే విమానం నిరీక్షించాల్సి వచ్చింది. అసలేం జరిగింది?ఉదయం వేళ విజయవాడ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రన్‌వే స్పష్టంగా కనిపించలేదు. విమానాల రాకపోకలకు అవసరమైన విజిబిలిటీ కనిష్ట స్థాయికి పడిపోయింది. ఈ క్రమంలోనే ప్రపంచ కుబేరుడు, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ప్రయాణిస్తున్న విమానం ఎయిర్ పోర్టుకు చేరుకున్నప్పటికీ, ఏటీసీ ) సిగ్నల్ అనుమతించకపోవడంతో పైలట్లు గాలిలోనే విమానాన్ని చక్కర్లు కొట్టించారు. సుమారు 15 నిమిషాల పాటు గాలిలోనే నిరీక్షించాల్సి వచ్చింది. అనంతరం, వాతావరణం కాస్త అనుకూలించడంతో ఏటీసీ అధికారుల ఆదేశాలతో విమానం సురక్షితంగా రన్‌వేపై ల్యాండ్ అయింది.కీలక పర్యటనపై ఉత్కంఠఏపీ ప్రభుత్వంతో సంజీవని వైద్య సేవ సహా కొన్ని కీలక సామాజిక ప్రాజెక్టుల చర్చల నిమిత్తం బిల్ గేట్స్ అమరావతి వస్తున్న సంగతి తెలిసిందే. సీఎం చంద్రబాబుతో చర్చల అనంతరం బిల్ గేట్స్ ఏ ప్రకటన చేస్తారన్నది అందరికీ ఆసక్తికరంగా మారింది.

# గన్నవరంలో బిల్ గేట్స్‌కు ఘన స్వాగతం



**అమరావతి, ఫిబ్రవరి 16:** గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్‌తోపాటు ఆయన ప్రతినిధి బృందం సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో గన్నవరం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వారికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తోపాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు పొగ మంచు కారణంగా దాదాపు 15 నిమిషాలపాటు.. బిల్స్ గేట్స్ ప్రతినిధుల బృందం ప్రయాణిస్తున్న విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఏటీసీ అనుమతి ఇవ్వడంతో గన్నవరం ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అయింది. ఇక బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతోపాటు స్వాగతం పలికిన మంత్రులు, అధికారుల బృందం వెలగపూడిలోని సచివాలయానికి ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరారు. సచివాలయం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు వీరికి స్వాగతం పలకనున్నారు. అనంతరం బిల్ గేట్స్ ప్రతినిధి బృందంతో వారంతా సమావేశం కానున్నారు.గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు విస్తరించే అంశంపై వీరంతా చర్చించనున్నారు. ఆ తర్వాత ఆర్టీజీఎస్ కేంద్రానికి చేరుకుని.. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని బిల్ గేట్స్ ప్రతినిధి బృందం పరిశీలించనుంది. రియల్ టైమ్ గవర్నెన్స్ విధి విధానాలు, ఫలితాలను ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించనున్నారు.అలాగే గేట్స్ బృందంతో సీఎం, మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశం కానున్నారు. ఇందులో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై సీఎం ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సంజీవని తదితర ప్రాజెక్టులను బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు వివరిస్తారు.బిల్ గేట్స్‌కు చెందిన గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్ట్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఉండవల్లి సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో బిల్ గేట్స్ బృందం పర్యటించనుంది. అక్కడ డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహకారంతో చేపట్టే సాగు విధానాన్ని ఈ బృందం పరిశీలించనుంది. ఈ బృందం వెంట సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులు, అధికారులు ఉండనున్నారు.

## 2029లో ఆలయాల ముందు అడుక్కు తింటావ్.. కిరాక్ ఆర్పీకి వైసీపీ నేత వార్నింగ్

**అమరావతి:** కమెడియన్, టీడీపీ మద్దతుదారుడు కిరాక్ ఆర్పీ మీద వైసీపీ శ్రేణులు భగ్గుమంటున్నాయి, వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను అనుకరిస్తూ కిరాక్ ఆర్పీ మాట్లాడిన మాటలు, తీరుపై వైసీపీ నేతలు, కార్యకర్తలు మండిపడుతున్నారు. కిరాక్ ఆర్పీ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగ మల్లేశ్వరి .. కిరాక్ ఆర్పీపై విరుచుకుపడ్డారు. కిరాక్ ఆర్పీకి వార్నింగ్ ఇచ్చారు. తీరు మార్చుకోకుంటే 2029లో ఆలయాల ముందు అడుక్కుతినే రోజులొస్తాయంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది." కిరాక్ ఆర్పీ.. ఒళ్లు బలిసి మాట్లాడుతున్నావ్. ఎవరిని పడితే వాళ్లను, ఏదిపడితే అది మాట్లాడుతున్నావ్. కాస్త ఒళ్లూ, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు. లోపాలుంటే చెప్పటంలో తప్పులేదు. కానీ వ్యక్తిలోని లోపాన్ని అవహేళన చేస్తూ నువ్వు చేస్తున్న యాక్టింగ్, రాబోయే రోజులలో నీకు ప్రాక్టీస్ అవుతుంది. బొత్స గారి గురించి మాట్లాడే అర్హత నీకుందా. ఆయన చిటికెన వేలి మీద ఉన్న వెంట్రుకతో కూడా నువ్వు సమానం కాదు. పిచ్చుక మీద బ్రహ్మాస్త్రంలా నీ గురించి ఎందుకులే అనుకున్నా. కానీ చాలా శ్రుతిమించిపోయావ్. జాగ్రత్త.""ఉత్తరాంధ్ర ప్రాంతానికి వస్తే సొరకు ఎరేసినట్లు వేసేస్తారు. ఎవరిని చూసి మాట్లాడుతున్నావ్. కోటీ 32 లక్షల మంది తొక్కిపట్టి నార తీసే రోజు వస్తుంది. కంట్రోల్‌గా ఉండు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మర్యాదగా ఉంటే బాగుంటుంది. నేతలపై ఇష్టానుసారం మాట్లాడితే.. ఇప్పుడు చేసే యాక్టింగ్ నిజమవుద్ది. ఏ గుళ్ల ముందో, రైల్వేస్టేషన్ల ముందో, బస్టాండ్ల వద్దో అడుక్కుంటావ్.. నోరు, ప్రవర్తన అదుపులో ఉంటే మంచిది అంటూ వైసీపీ నేత నాగ మల్లేశ్వరి వార్నింగ్ ఇచ్చారు.

# దేశవ్యాప్తంగా సీసీటీవీలు ఏర్పాటు- రాష్ట్రాలను కలుపుతూ భారీ నెట్‌వర్క్



**న్యూఢిల్లీ:** డ్రగ్స్ రవాణాను అడ్డుకునేందుకు దేశవ్యాప్తంగా పటిష్ఠమైన 'సీసీటీవీ కెమెరాల నెట్‌వర్క్‌'ను ఏర్పాటు చేయబోతున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, దశాబ్దాలుగా దేశాన్ని భయపెడుతున్న నక్సలిజం సమస్యకు ఈ ఏడాది మార్చి 31 నాటికి శాశ్వతంగా చరమగీతం పాడబో తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు భారతదేశ అం తర్గత భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దేశ యువతను పట్టిపీడిస్తున్న మాదక ద్రవ్యాల మహమ్మారిని సమూలంగా అంతం చేసేందుకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఒక భారీ ప్రణాళికను సిద్ధం చేసింది.దిల్లీ పోలీసుల 79వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమిత్ షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భవిష్యత్ కార్యాచరణను వివరించారు. "రాబోయే కొద్ది నెలల్లోనే కొత్త 'జాతీయ భద్రతా నిర్మాణాన్ని' ఏర్పాటు చేస్తాం. దీని ప్రధాన లక్ష్యం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే. ఇం దుకోసం దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ ఒక భారీ సీసీ టీవీ నెట్‌వర్క్‌ను సృష్టిస్తాం. వీటిని పర్యవేక్షించడానికి 'ఇం టిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్స్' ఏర్పాటు చేస్తాం. ఈ నిఘా వ్యవస్థకు చట్టపరమైన రక్షణ కూడా కల్పిస్తాం. దీనివల్ల డ్రగ్స్ నేరాలను రియల్ టైమ్‌లో పసిగట్టడం సులభమవుతుంది" అని షా అన్నారు.సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతకేవలం అంతర్గత భద్రతే కాదు, సరిహద్దుల రక్షణపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని షా తెలిపారు. "దేశంలోని ప్రతి భూ సరిహద్దులో భద్రతా ఏర్పాట్లను ఆధునీకరిస్తాం. నిఘా వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఫెన్సింగ్ (కంచె), ఇతర మౌలిక సదుపాయాలను బలపరుస్తాం. చొరబాట్లను అడ్డుకునేందుకు సరిహద్దు భద్రతా దళాల మధ్య సమన్వయం పెంచుతాం. అక్రమ ప్రవేశాలకు ఇక ఆస్కారం ఉండదు" అని తెలిపారు.అమిత్ షా తన ప్రసంగంలో మావోయిస్టుల ఏరివేతపై స్పష్టమైన డెడ్‌లైన్ విధించారు. "నక్సలిజం ఒకప్పుడు దేశంలోని 11 రాష్ట్రాలకు విస్తరించి పెద్ద సవాలుగా ఉండేది. కానీ ఇప్పుడు ఆ సమస్య దాదాపుగా కొలిక్కి వచ్చింది. ప్రభావిత ప్రాంతాలను మావోయిస్టుల చెర నుంచి విడిపించడానికి మనం చాలా దగ్గరగా ఉన్నాం. మార్చి 31, 2026 నాటికి దేశం నుంచి మావోయిస్టు హింసను పూర్తిగా తుడిచిపెట్టేస్తాం. ఇది మన భద్రతా దళాలకు దక్కే అతిపెద్ద విజ యం." అని అన్నారుభద్రతకు స్వర్ణయుగంగత 12 ఏళ్ల కాలాన్ని (2014 నుంచి 2026 వరకు) భారత అంతర్గత భద్రత చరిత్రలో 'స్వర్ణయుగం'గా అమిత్ షా అభివర్ణించారు. "2014కు ముందు దేశాన్ని కశ్మీర్ సమస్య, ఈశాన్య రాష్ట్రాల్లో అలజడి, మావోయిస్టు హింస అనే మూడు ప్రధాన సమస్యలు వేధించేవి. ఈ మూడు సమస్యలు 3-4 దశాబ్దాలుగా దేశాన్ని పట్టిపీడించాయి. కానీ ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు మారాయి. కశ్మీర్, ఈశాన్య భారతం, నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో హింస 80 శాతం తగ్గింది. ఈ మూడు ప్రాంతాలు పూర్తిగా హింస రహితంగా మారే రోజు ఎంతో దూరంలో లేదు" అని వివరించారు.ఈశాన్యంలో శాంతి పవనాలుఈశాన్య రాష్ట్రాల్లో వచ్చిన మార్పులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రస్తావించారు. "అక్కడ 10,000 మందికి పైగా యువకులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 20కి పైగా శాంతి ఒప్పందాల ద్వారా ఆ ప్రాంతంలో ప్రశాంతత నెలకొల్పగలిగాం" అని అన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో తెచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల గురించి కూడా షా మాట్లాడారు. "రాబోయే కాలంలో ఈ చట్టాలను సంపూర్ణంగా, సమర్థవంతంగా అమలు చేయడంపైనే హోం శాఖ దృష్టి సారిస్తుంది. ఇస్తున్నాం. వారికి కావాల్సిన పరికరాలను సమకూ రుస్తున్నాం" అని చెప్పారు.దిల్లీ పోలీసులకు ప్రశంసలుదేశ రాజధాని రక్షణలో దిల్లీ పోలీసులు చూపుతున్న తెగువను మంత్రి అమిత్ షా కొనియాడారు. "పార్లమెంట్ దాడి కేసు అయినా, ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు అయినా, దిల్లీ పోలీసులు సమర్థవంతంగా పనిచేశారు. క్లిష్టమైన కేసులను ఛేదించడంలో వారి నైపుణ్యం అద్భుతం. దేశ రక్షణలో వారు చేస్తున్న కృషి వెలకట్టలేనిది. 2029 నాటికి దేశం ఎదుర్కొంటున్న అన్ని భద్రతా సవాళ్లను సమన్వయంతో, నిరంతర కృషితో అధిగమిస్తాం" అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

# అస్సాం సీఎం బిశ్వశర్మపై ఆరోపణలు పిటీషన్లను తిరస్కరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ:** ముస్లింలకు వ్యతిరేకంగా వీడియోను పోస్టు చేసిన అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మపై చర్యలు తీసుకోవాలని దాఖలైన పిటీషన్లను ఇవాళ సుప్రీంకోర్టు( తిరస్కరించింది. కమ్యూనిస్టు పార్టీ నేతలు అన్నే రాజా, డాక్టర్ హీరన్ గోహెయిన్ ఆ పిటీషన్లు వేశారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, విపుల్ పాంచోలీతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్లపై విచారణ చేపట్టింది. సీఎం బిశ్వ శర్మపై ఉన్న ఆరోపణల కేసుల్లో గుహతి హైకోర్టును ఆశ్రయించడం బెటర్ అని సుప్రీంకోర్టు చెప్పింది. సీఎం బిశ్వశర్మపై దాఖలైన కేసులను సుప్రీం విచారణ చేపట్టాల్సిన అవసరం లేదని, ఇది హైకోర్టు పరిధిలోనే జరగాలని, ఈ పిటీషన్లను త్వరితగతిన విచారణ కు చేపట్టాలని హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కోరుతున్నామని సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది.ఈ కేసుల్లో మీరు హైకోర్టుకు వెళ్లలేదని, మరొక కోర్టు పరిధిని తాము తక్కువగా చూడలేమని, అన్నింటికీ సుప్రీంకోర్టు మైదానం కాలేదని, ఇలాంటి కేసుల్లో హైకోర్టు న్యాయం చేస్తుందన్న నమ్మకం ఉందని సీజేఐ కాంత్ అన్నారు. బిశ్వ శర్మపై చర్యలు తీసుకోవాలని గతంలోనే గుహతి హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ రాశారని సీనియర్ న్యాయవాది సీయూ సింగ్ తెలిపారు. కేవలం అస్సాంలోనే కాదు, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల్లోనూ విద్వేష వ్యాఖ్యలు చేసినట్లు బిశ్వశర్మపై ఆరోపణలు చేశారు.

# అస్సాం కాంగ్రెస్‌కు భూపేన్ బోరా రాజీనామా



**గువాహతి:** అస్సాం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా ఆ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో ఆయన బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే కొన్ని గంటల్లోనే యూటర్న్ తీసుకున్నారు. తన రాజీనామాను బోరా వెనక్కి తీసుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత భూపేన్ కుమార్ బోరా 2021 నుంచి 2025 వరకు అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. గత ఏడాది ఆయన స్థానాన్ని గౌరవ్ గొగోయ్ భర్తీ చేశారు.కాగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన భూపేన్ బోరా కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చారు. సోమవారం ఉదయం ఆ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ నాయకత్వం తనను విస్మరిస్తున్నదని, రాష్ట్ర యూనిట్‌లో తనకు తగిన బాధ్యత దక్కలేదని అందులో ఆరోపించినట్లు తెలిసింది.మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు తన రాజీనామా లేఖను ఈమెయిల్ చేసినట్లు భూపేన్ బోరా మీడియాకు తెలిపారు. ఏ ప్రత్యేక వ్యక్తి వల్ల లేదా ఏ వ్యక్తిగత కారణం వల్ల పార్టీకి రాజీనామా చేయలేదని చెప్పారు. 'నేను 32 సంవత్సరాలుగా కాంగ్రెస్‌కు సేవ చేస్తున్నా. పార్టీ భవిష్యత్తు గురించి ఆందోళన చెందుతున్నా. పార్టీ హైకమాండ్‌కు పంపిన రాజీనామా లేఖలో నా కారణాలను సవివరంగా వివరించా' అని అన్నారు.అయితే, అస్సాం కాంగ్రెస్ మాజీ చీఫ్ భూపేన్ బోరా ఆ పార్టీకి రాజీనామా చేయడం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. అస్సాం కాంగ్రెస్ పార్టీలోని చివరి హిందూ నేత ఆ పార్టీని వీడారని సీఎం హిమంత బిస్వా శర్మ అన్నారు. ఆయనతో పాటు మరికొందరిని బీజేపీలోకి స్వాగతిస్తానని చెప్పారు.

# ఎన్నికల వేళ కాంగ్రెస్‌లో రాజీనామా కలకలం



**అసోం :**అసోంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలో రాజీనామా కలకలం రేపింది. రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భూపెన్ కుమార్ బోరా రాజీనామా చేశారు. దీనిపై హైకమాండ్ జోక్యం చేసుకోవడంతో తన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. మరోవైపు బోరా రాజీనామా వార్త వచ్చిన వెంటనే అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. బోరా కోసం బీజేపీ తలుపులు తెరిచే ఉంటాయని కీలక వ్యాఖ్యలు చేశారు.మరోవైపు తన రాజీనామాను వెనక్కి తీసుకున్నందుకు భూపేన్ బోరాకు అసోం కాంగ్రెస్ ఇన్?ఛార్జ్ భన్వర్ జితేంద్ర సింగ్ కృతజ్ఞతలు తెలిపారు. 'కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భూపే న్ బోరా కాంగ్రెస్ కుటుంబంలో ముఖ్యమైన సభ్యుడు. ఆయన తన రాజీనామాను మా పార్టీ జాతీయ అధ్యక్షుడికి పంపారు. కొన్నిసార్లు కాంగ్రెస్ కుటుంబంలో అభిప్రాయ భేదాలు ఉంటాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు ఆయన రాజీనామాను ఆమోదించలేదు. రాహుల్ గాంధీతో సహా పార్టీ నాయకత్వం ఆయనతో సుదీర్ఘ చర్చలు జరిపింది. చర్చల ద్వారా దీనిని పరిష్కరించుకున్నాము. ఆయన గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో ఉన్నారు' అని జితేంద్ర సింగ్ పేర్కొన్నారు.ముందుగా బోరా తన రాజీనామా లేఖను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పంపినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్టీ నాయకత్వం తనను పట్టించుకోవడం లేదని ఖర్గేకు రాసిన లేఖలో బోరా పేర్కొన్నట్లు వర్గాలు తెలిపాయి. రాష్ట్ర యూనిట్‌లో తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ప్రస్తావించినట్లు పేర్కొన్నాయి. అయితే, భూపెన్ బోరా చేసిన రాజీనామాను కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదించలేదని, రాహుల్ గాంధీతో మాట్లాడిన అనంతరం బోరా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని పీసీసీ చీఫ్ గౌరవ్ గొగొయ్ అన్నారు.రాజీనామాపై బోరా స్పందనఅంతకుముందు సోమవారం ఉదయం 8 గంటలకు పార్టీ హైకమాండ్?కు తన రాజీనామా లేఖను పంపినట్లు బోరా స్పందించారు. ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నానో లేఖలో వివరంగా రాసినట్లు చెప్పారు. ఇంతకంటే ఎక్కువగా ఏం మాట్లాడదలచుకోలేదని, సరైన సమయంలో మీడియాను ఆహ్వానించి పూర్తి వివరాలు చెబుతానని తెలిపారు. వ్యక్తిగత లేదా ఎవరి వల్లనో రాజీనామా చేయలేదని చెప్పారు. 32 ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉన్నానని, పార్టీ భవిష్యత్తుపై ఆందోళనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇతర పార్టీల్లో చేరతారా అని బోరాకు ప్రశ్నించగా, ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ నుంచి అధికారిక ఆహ్వానం రాలేదని తెలిపారు. రాజకీయాలకు వీడ్కోలు చెప్పాలనే ఉద్దేశంతో రాజీనామా చేయలేదని స్పష్టం చేశారు.బోరా రాజీనామాపై స్పందించిన అసోం సీఎంఅటు భూపెన్ కుమార్ బోరా రాజీనామా చేసిన కొన్ని గంటలకే అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్పందించారు. భూపెన్ బోరా బీజేపీలో చేరాలని అనుకుంటే తమ పార్టీ తలుపులు తెరిచి ఉన్నాయని అన్నారు. అవసరమైతే సురక్షితమైన స్థానం నుంచి ఎన్నుకోవడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. కాంగ్రెస్?లో సాధారణ కుటుంబం నుంచి వచ్చిన హిందూ నాయకుడు బోరా అని శర్మ అన్నారు. అలాగే కాంగ్రెస్‌ను వంశపారంపర్య రాజకీయాలతో నడిచే పార్టీగా విమర్శించారు. కాంగ్రెస్‌లో సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన నేతలు ఎదగలేరనే సంకేతాన్ని ఈ రాజీనామాతో అర్థమవుతుందని అన్నారు. ఇలాంటి రాజకీయాలకు తాను విరుద్ధంగా ఉంటారని తెలిపారు. తాను కూడా మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చారని, బీజేపీ తనను ముఖ్యమంత్రిని చేసిందని గుర్తు చేశారు.భూపెన్ బోరాతో ప్రస్తుతం ప్రత్యక్ష లేదా పరోక్ష సంబంధం బోరా, తాను ఒకే సమయంలో కాంగ్రెస్?లో చేరినట్లు చెప్పారు. అయితే తాను 22 సంవత్సరాల తర్వాత పార్టీని విడిచిపెడితే బోరా మాత్రం కొంచెం ఎక్కువ కాలం ఉన్నారని అన్నారు. బోరా రాజీ–ామా లేఖలో కాంగ్రెస్?ను బుజ్జగింపు రాజకీయాలకు పాల్ప డుతోందని ఆరోపించినట్లు చెప్పారు. అలాగే గౌరవ్ గొగొయ్ తన పాకిస్థాన్ పర్యటనపై సరైన వివరణ ఇవ్వలేకపోయారని తెలిపినట్లు బిశ్వ శర్మ పేర్కొన్నారు.ఎవరు భూపెన్ బోరా?అసోంలో భూపెన్ రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2021 నుంచి 2025 వరకు అసోం కాంగ్రెస్ స్థానంలో గౌరవ్ గొగొయ్ నియమితులయ్యారు. ఇక ఈ ఏడాదిలో అసోం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ పదవీకాలం మే 20తో ముగుస్తుంది. మొత్తం 126 స్థానాలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో బోరా రాజీనామా చేసి బీజేపీలో చేరితే కాంగ్రెస్? పార్టీకి మరింత నష్టం జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అన్నారు.

# ఇంటిపైన బాంబులు తయారు చేస్తుండగా పేలుడు





**భువనేశ్వర్:** కొందరు వ్యక్తులు వారి ఇంటిపైన బాంబులు తయారు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. సీసీటీవీలో రికార్డైన ఈ పేలుడు వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఒడిషా రాజధాని భువనేశ్వర్‌లో ఈ సంఘటన జరిగింది. జనవరి 27న మధ్యాహ్నం 2.45 గంటల సమయంలో సుందర్‌పాడా ప్రాంతంలోని ఒక ఇంటిపై అక్రమంగా బాంబులు తయారు చేసేందుకు నలుగురు వ్యక్తులు ప్రయత్నించారు.కాగా, ఈ సందర్భంగా భారీ పేలుడు సంభవించింది. మంటలు అంటుకోవడంతో ఒక మహిళ, మరికొందరు పరుగులు తీశారు. ఆ నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఒక వ్యక్తికి తీవ్ర రక్త స్రావమైంది. వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు మరణించారు. మృతులను షానవాజ్ మాలిక్, అతడి తల్లిగా పోలీసులు గుర్తించారు.మరోవైపు స్థానికంగా కలకలం రేపిన ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పేలుడు జరిగిన స్థలం నుంచి గన్‌పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీంతో షానవాజ్ మాలిక్, అతడి సహచరుడు అమియా మాలిక్, అతడి తల్లి, మరో వ్యక్తి కలిసి వారి ఇంటిలో అక్రమంగా బాంబులు తయారు చేస్తున్నట్లు అనుమానించారు.కాగా, షానవాజ్‌కు నేర చరిత్ర ఉన్నదని పోలీస్ అధికారి తెలిపారు. అతడి కుటుంబం ఏదో కుట్ర కోసం బాంబులు తయారు చేస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆ ఇంట్లో మరింతగా తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కూడా దర్యాప్తు కోసం రంగంలోకి దిగింది. మరోవైపు ఈ పేలుడుకు సంబంధించిన సీసీటీవీ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# పార్లమెంట్ సజావుగా సాగడం రాహుల్‌కు ఇష్టం లేదు



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. పార్లమెంట్ సజావుగా సాగడం లోక్‌సభలో విపక్షనేతకు ఇష్టం లేదని ఆరోపించారు. కొన్ని ఎన్జీఓలు కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని రాహుల్‌కు భోదించాయని, అందుకే ఆయన సభను అడ్డుకు ంటున్నారని విమర్శించారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు కిరణ్ రిజిజు వ్యాఖ్యాని ంచారు."రాహుల్ గాంధీకి సభ సజావుగా సాగడం ఇష్టం లేదు. అందుకే ఆయన సభలో సమస్యలను సృష్టించడంపై ఆసక్తి చూపిస్తున్నారు. కాంగ్రెస్‌కు మంచి రోజులు వస్తాయని రాహుల్ గాంధీకి కొన్ని ఎన్జీఓలు బోధించాయి. కానీ వారికి ఎప్పటికీ మంచి రోజులు రావు. తదుపరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సీట్ల సంఖ్య మరింత తగ్గుతుంది. ప్రతిపక్షాలు సభను అడ్డుకోవడంపై పాల క కూటమికి (ఎన్డీఏ) ఎటువంటి సమస్య లేదు. ఎందుకంటే సభలో పరిస్థితిని చక్కదిద్దడానికి నేను అనేక ప్రయత్నాలు చేశాను. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేసీ వేణుగోపాల్, మరికొంత మంది నేతలతో సభ సజావుగా జరగడం గురించి మాట్లాడాను." అని కిరణ్ రిజిజు తెలిపారు.విపక్ష పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవు : కేంద్రమంత్రి కిరణ్ రిజిజుప్రతిపక్షాల పార్టీలన్నీ కాంగ్రెస్‌తో లేవని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. పార్లమెంట్‌లో చిన్న పార్టీలు మాట్లాడే సమయాన్ని కోల్పోతున్నందున సభను నిలిపివేయవద్దని కాంగ్రెస్‌పై ఒత్తిడి ఉందని తెలిపారు. "చిన్న పార్టీలు తమకు కేటాయించిన సమయాన్ని పార్లమెంట్‌లో ఉపయోగించు కోలేకపోతున్నాయి. చిన్న పార్టీల్లో కొన్ని స్పీకర్‌పై విపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై సంతకం కూడా చేయలేదు. ఇతర రాజకీయ పార్టీలకు చెందిన కొందరు ఎంపీలు సభ సజావుగా పనిచేయాలని కోరుకుంటున్నామని నాకు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా ఎన్నికల్లో ఓడిపోవడంతో నిరాశలో కూరుకుపోయింది." అని రిజిజు వ్యాఖ్యానించారు.వాడీవేడీగా బడ్జెట్ సమావేశాలుగత నెల (జనవరి) 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మాట్లాడారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. అయితే ఈ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా సాగాయి. సభలో గందరగోళం నెలకొనడంతో లోక్‌సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు మండిపడ్డారు.సభను కుదిపేసిన ఆర్మీ మాజీ చీఫ్ బుక్ అంశఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకాన్ని సభలోకి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకొచ్చారు. అలాగే సభలో ఈ బుక్‌లోని అంశాలకు ప్రస్తావించారు. ప్రధాని మోదీకి సైతం ఈ పుస్తకాన్ని అందిస్తానని రాహుల్ తెలిపారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ భగ్గుమంది. లోక్‌సభలో రాహుల్ తీరుపై మండిపడింది. ఈ క్రమంలో కొందరు స్పీకర్‌పై కాగితాలు విసిరారు. దీంతో ఎనిమిది మంది విపక్ష ఎంపీలను పార్లమెంట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు.

# కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం ఏడుగురు కార్మికులు మృతి



**జైపూర్:** కెమికల్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో ఏడుగురు కార్మికులు మరణించారు. సుమారు పది మంది కార్మికులు చిక్కుకున్నట్లు అనుమానిస్తున్నారు. ఫైర్ సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రాజస్థాన్‌లోని భివాడిలో ఈ సంఘటన జరిగింది. సోమవారం ఉదయం 9.30 గంటల సమయంలో పారిశ్రామిక ప్రాంతంలోని ప్రైవేట్ రసాయన కర్మాగారంలో మంటలు చెలరేగాయి. నిమిషాల్లోనే ఆ ఫ్యాక్టరీ మొత్తం మంటలు వ్యాపించాయి. ఆ సమయంలో సుమారు 25 మంది కార్మికులు అక్కడ పని చేస్తున్నారు.కాగా, మంటలను గమనించిన పలువురు కార్మికులు కెమికల్ ఫ్యాక్టరీ నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకున్నారు. గంటన్నరపాటు శ్రమించి మంటలను ఆర్పివేశారు. ఈ అగ్నిప్రమాదంలో ఏడుగురు కార్మికులు మరణించినట్లు గుర్తించారు. మరో పది మంది ఆచూకీ తెలియడం లేదు. ఆ ఫ్యాక్టరీలో లోపల వారు చిక్కుకున్నట్లు అనుమానిస్తున్నారు.మరోవైపు కెమికల్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదంపై దర్యాప్తు జరుపుతున్నట్లు డీఎస్పీ, జిల్లా అధికారులు తెలిపారు. మంటలకు కారణాన్ని గుర్తించడానికి, భద్రతా లోపాలపై దర్యాప్తు కోసం మెజిస్టీరియల్ విచారణకు జిల్లా యంత్రాంగం ఆదేశించింది.

# మతపరమైన ప్రదేశాల్లో మహిళల వివక్ష కేసు - 9మంది న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు



**కేరళ :**కేరళలోని శబరిమల ఆలయంతో సహా పలు మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును విచారించేందుకు తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఈ విచారణను ధర్మాసనం ఏప్రిల్ 7న ప్రారంభిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమల్య బాగ్చి, విపుల్ ఎం పంచోలితో కూడిన ధర్మాసనం చెప్పింది. ఇది ఏప్రిల్ 22 నాటికి ముగిసే అవకాశం ఉందని పేర్కొంది.మహిళల ప్రవేశంపై నిషేధానికి సంబంధించి మార్చి 14లోపు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, ఆలయ నిర్వాహకులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. శబరిమలతో పాటు మసీదులు, దర్గాలోకి మహిళల ప్రవేశంపై కూడా విచారించనుంది. అలాగే ఇతరులను పెళ్లి చేసుకున్న పార్సీ మహిళలకు మతపరమైన ప్రాంగణాల్లోకి ప్రవేశం లేకపోవండ వంటి అంశాలపై పరిగణనలోకి తీసుకుంది. అయితే నిర్ణయించిన షెడ్యూల్?కు కట్టుబడి ఉండాలని అన్ని పక్షాలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. 2019లో అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే ఏర్పాటు చేసిన 9 మంది న్యాయమూర్తుల ధర్మాసనం సమీక్ష పిటిషన్ల నిర్వహణను ఇప్పటికే నిర్ణయించిందని తెలిపారు. అయితే కొవిడ్ కారణంగా ఈ అంశంపై విచారణలను అకస్మాత్తుగా రద్దు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. దాదాపు ఐదేళ్ల తర్వాత మరో కొత్త ధర్మాసనంతో దీనిపై విచారణ జరపనున్నట్లు వెల్లడించారు. నోడల్ కౌన్సిల్లు అండ్ అమికస్ నియామకాలు2018 శబరిమల తీర్పు సమీక్షించాలనే మద్దతుదారుల తరఫున నోడల్ న్యాయవాదిగా కృష్ణ కుమార్ సింగ్?ను, వ్యతిరేక పక్షాల తరఫున శాశ్వతి పారిని ధర్మాసనం నియమించింది. అమికస్ కురియేగా సీనియర్ అడ్వకేట్ కే పరమేశ్వర్, సహాయకుడిగా శివం సింగ్? నియమితులయ్యారు. 2018 శబరిమల తీర్పును సమీక్షించాలనే పటిషన్లకు కేంద్ర ప్రభుత్వ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మద్దతు తెలిపారు. అన్ని వయస్సుల మహిళలకు ప్రవేశం అనుమతించిన తీర్పును మళ్లీ పరిశీలించాలని సూచించారు.2018లో శబరిమలలో 10 నుంచి 50 ఏళ్ల మధ్య మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని రద్దు చేస్తూ ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ ఆచారం లింగ వివక్షగా పేర్కొంది. అయితే ఈ తీర్పుపై భారీ నిరసనలు జరిగాయి. తీర్పును సమీక్షించాలంటూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ కేసును 2019లో 9మంది న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి రిఫర్? చేసింది. 2020 మే 11న రివ్యూ పిటిషన్ల దశలో కూడా న్యాయపరమైన ప్రశ్నలను ప్రధాన ధర్మాసనానికి పంపించే అధికారం కోర్టుకు ఉంటుందని స్పష్టం చేసింది.ధర్మాసనం ముందున్న కీలక ప్రశ్నలుఇక 2020లో రూపొందించిన ఏడు ప్రధాన న్యాయపరమైన ప్రశ్నల ఆధారంగానే ప్రస్తుత విచారణ సాగనుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు పరిధి ఎంత? ఆర్టికల్ 25 వ్యక్తిగత హక్కులు, ఆర్టికల్ 26 మత సంస్థల హక్కులు మధ్య సంబంధం ఏంటి? వంటి ప్రశ్నలను ధర్మాసనం పరిశీలించనుంది. అలాగే మత సమూహానికి చెందని వ్యక్తి పిల్ ద్వారా ఆచారాలను ప్రశ్నించవచ్చా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

# యెజ్డి రోడ్‌స్టర్‌లో స్పెషల్ ఎడిషన్- టీజర్ చూశారా






ద్విచక్ర వాహన తయారీ సంస్థ క్లాసిక్ లెజెండ్స్ మాతృ సంస్థ అయిన యెజ్డి మోటార్‌సైకిల్ తన "రోడ్‌స్టర్ యెజ్డి రోడ్‌స్టర్?"లో కొత్త ప్రత్యేక ఎడిషన్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ బైక్‌ను మార్చి 3, 2026న విడుదల చేయబోతోంది.యెజ్డి మోటార్‌సైకిల్ సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా కంపెనీ కొత్త క్రిప్టిక్ టీజర్ చిత్రాన్ని షేర్ చేసింది. ఈ అప్?కమింగ్ బైక్ గురించి ఎటువంటి కచ్చితమైన వివరాలను వెల్లడించనప్పటికీ, దీని క్యాప్షన్?లో రోడ్‌స్టర్ అనే హ్యాష్‌ట్యాగ్ ఉంది. కంపెనీ ఈ ప్రత్యేక ఎడిషన్?ను నియో-రెట్రో మోటార్‌సైకిల్ ఆధారంగా తీసుకొస్తుందని తెలుస్తోందిఇంకా ఈ టీజర్ ఇమేజ్‌లో నల్లటి ఫుల్-ఫేస్ హెల్మెట్ ధరించిన రైడర్, దాని వైజర్‌పై ఎర్రటి చంద్రబింబాన్ని చూడొచ్చు. అయితే కంపెనీ ఇమేజ్‌లో "ఒష్ట్రఅం అంత్‌ ఖ , ఊ'ం ఖ ంఅస్త్రఅ" అని పేర్కొంది. ఇంకా ఈ యెజ్డి రోడ్‌స్టర్ స్పెషల్ ఎడిషన్ టీజర్?లోని క్యాప్షన్?లను గమనిస్తే "" అనే హ్యాష్‌ట్యాగ్ కూడా ఉంది.దీన్నిబట్టి యెజ్డి రోడ్‌స్టర్ ' ప్రత్యేక కాస్మెటిక్ డీటెయిలింగ్, యునిక్ పెయింట్ జాబ్‌ను కలిగి ఉంటుందని భావిస్తున్నారు, ఇది ప్రామాణిక మోడల్ నుంచి భిన్నంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రత్యేక ఎడిషన్ మోటార్‌సైకిల్‌లో ఆప్షనల్? యాక్సెసరీలను స్టాండర్డ్?గా అందించవచ్చు, అయితే కంపెనీ దీనిపై పూర్తి వివరాలు ఇంకా నిర్ధారించలేదు.2025 యెజ్డి రోడ్‌స్టర్ డిజైన్: యెజ్డి రోడ్‌స్టర్?లో లేటెస్ట్ వెర్షన్?ను ఇటీవలే ఆగస్టు 2025లో ప్రారంభించారు. ఇందులో కాస్మెటిక్ మార్పులు, మెకానికల్ అప్‌గ్రేడ్‌లు ఉన్నాయి. దీనిలో కొత్త రగ్డ్ రియర్ ఫెండర్, మెరుగైన ఎర్గోనామిక్స్ కోసం అప్డేటెడ్ హ్యాండిల్‌బార్లు, ౹ాజుణ హెడ్‌ల్యాంప్‌లు టెయిల్‌లైట్‌లతో సహా కొత్త లైటింగ్ ఎలిమెంట్స్, అలాగే కొత్త ఇండికేటర్లు ఉన్నాయి.ఈ బైక్ క్రోమ్ బెజెల్‌తో కూడిన ఫుల్లీ డిజిటల్ సింగిల్-పాడ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కలిగి ఉంది. హ్యాండిల్‌బార్‌లలో ఖూదీ టైప్-ూా, టైప్-జ ఛార్జింగ్ పోర్ట్‌లు ఉన్నాయి. ఈ మోటార్‌సైకిల్?లో డ్యూయల్-ఛానల్ ాదీూతో డిస్క్ బ్రేక్‌లు, ట్యూబ్‌లెస్ టైర్‌లతో అల్లాయ్ వీల్స్ అందించారు.2025 యెజ్డి రోడ్‌స్టర్ ఇంజిన్: 2025 మోడల్‌లో అతిపెద్ద మార్పు కొత్త ఆల్ఫా2 334 ఎఎ సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్. ఈ ఇంజిన్ 29 ఎప్షజూ, 29.8 చీఎ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. మెరుగైన శుద్ధీకరణ, పనితీరు కోసం కంపెనీ ఈ ఇంజిన్?ను అప్‌గ్రేడ్ చేసింది.హార్డ్‌వేర్ విషయానికొస్తే, ఇది ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కుల ద్వారా సస్పెండ్ చేసిన డబుల్-క్రెడిల్ ఫ్రేమ్‌ను, వెనుక భాగంలో ప్రీలోడ్-అడ్జస్టబుల్ ట్విన్ షాక్ అబ్జార్బర్‌లను కలిగి ఉంది.

# భారత్‌లో యాపిల్ మరో షోరూమ్ షురూ- ఎప్పుడు, ఎక్కడంటే




: అమెరికా టెక్ దిగ్గజం యాపిల్ భారతదేశంలో మరో రిటైల్ స్టోర్?ను ప్రారంభించేందుకు జోరుగా ఏర్పాట్లు చేస్తోంది. ముంబయి బోరివాలిలో ప్రారంభించనున్న ఈ స్టోర్? బారికేడ్?ను ఇవాళ (ఫిబ్రవరి 13, 2026)న ఆవిష్కరించింది. ఇది కూడా కంపెనీ ఇటీవల ప్రారంభించిన "నోయిడా", "హెబ్బాల్", "కోరెగావ్ పార్క్" ఎక్స్‌క్లూజివ్ రిటైల్ స్టోర్ల మాదిరిగానే మన జాతీయ పక్షి నెమలి పింఛాల కళాత్మక థీమ్?ను కలిగి ఉంది.యాపిల్ 6వ షోరూమ్ ఓపెనింగ్ ఎప్పుడు: ఈ కొత్త స్టోర్ ముంబయి నగరంలో యాపిల్ రెండవ, భారత్‌లో ఆరవ షోరూమ్ కానుంది. భారత కాలమానం ప్రకారం ఫిబ్రవరి 26న మధ్యాహ్నం 1 గంటలకు "యాపిల్ బోరివలి" వినియోగదారులకు అందుబాటులోకి రానుంది.ఇకపోతే యాపిల్? మొట్టమొదటి స్టోర్ 2023లో ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ఉన్న జియో వరల్డ్ డ్రైవ్ మాల్‌లో ప్రారంభమైంది. దీన్ని "యాపిల్ దీఖజ" పేరుతో పిలుస్తున్నారు. ఇది ప్రారంభించిన మూడేళ్ల తర్వాత ఇప్పుడు కంపెనీ ఇక్కడ మరో రిటైల్ స్టోర్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది.యాపిల్ ఇటీవలే ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో తన ఐదవ రిటైల్ స్టోర్‌ను ప్రారంభించింది. డిసెంబర్ 11, 2025న ప్రారంభమైన ఈ స్టోర్ దిల్లీ-చీజ=లో యాపిల్ రెండవ షోరూమ్. ఇది నోయిడాలోని ఋాఖీ మాల్‌లో ఉంది.భారత్‌లో యాపిల్ ఇతర స్టోర్లు:యాపిల్ దీఖజ (ముంబయి): ఈ యాపిల్? స్టోర్? ఏప్రిల్ 18, 2023న జియో వరల్డ్ డ్రైవ్‌లో ప్రారంభమయింది. ఇది దాదాపు 20,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుంది. భారతదేశంలో ఇదే మొట్టమొదటి, అతిపెద్ద యాపిల్ స్టోర్.యాపిల్ సాకేత్ (దిల్లీ): ఈ స్టోర్?ను ఏప్రిల్ ఏప్రిల్ 20, 2023న సెలెక్ట్ సిటీవాక్ మాల్‌లో ప్రారంభించారు. ఇది దాదాపు 6,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.యాపిల్ హెబ్బాల్ (బెంగళూరు): ఈ యాపిల్ స్టోర్‌ను సెప్టెంబర్ 2, 2025న ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఆసియాలో ప్రారంభించారు. ఇది సుమారు 8,000 చదరపు అడుగుల విస్తీర్ణాన్ని కలిగి ఉంటుంది. ఇది దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి యాపిల్ స్టోర్.యాపిల్ కోరెగావ్ పార్క్ (పూణే): ఇది పుణేలోని కోపా మాల్ కోరెగావ్ పార్క్‌లో ఉంది. దీన్ని సెప్టెంబర్ 4, 2025న ప్రారంభించారు. ఇది సుమారు 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది.

# రానున్న దశకం విమానయానానిదే - శిక్షణ పూర్తి చేసుకున్న పైలట్లకు భారీ డిమాండ్




వైమానిక రంగం క్రమంగా అభివృద్ధి చెందుతోంది. ప్రయాణికుల సంఖ్య పెరుగుతండటంతో ఆ మేరకు విమానాలను సమకూర్చుకునేలా పలు విమానయాన సంస్థలు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాయి. విమానాల సంఖ్యకు తగిన విధంగా పైలెట్?లు, సిబ్బందితో పాటు విమానాల విడిభాగాలు రూపొందించే సంస్థలు, మరమ్మతు - నిర్వహణ చేపట్టే రంగాలకు డిమాండ్ ఏర్పడుతోంది. ఆయా రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.విమాన ప్రయాణం వైపు మొగ్గు : విమాన ప్రయాణానికి డిమాండ్ భారీగా ఉంది. తొందరగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చనే ఉద్దేశంతో చాలా మంది విమాన ప్రయాణంపై ఆసక్తి చూపిస్తున్నారు. ఉద్యోగ, వ్యాపార, వాణిజ్య అవసరాలతో పాటు పర్యాటకుల్లో కొంత మంది విమాన ప్రయాణం వైపు మొగ్గు చూపుతున్నారు. బస్సు, రైలు టికెట్లతో పోలిస్తే విమాన టికెట్ ధర ఎక్కువగా ఉన్నప్పటికీ ప్రయాణ సమయం ఎక్కువగా ఆదా అవుతుండటమే దీనికి కారణం. దేశంలోని ఎక్కడి నుంచి ఇంకెక్కడికైనా గరిష్ఠంగా రెండు గంటల సమయమే పడుతుంది.
రానున్న దశకం విమానయానానిదే - శిక్షణ పూర్తి చేసుకున్న పైలట్లకు భారీ డిమాంప్రపంచంలో భారత్?కు మూడో స్థానం : గతంతో పోలిస్తే విమాన ప్రయాణికుల సంఖ్య పెరిగింది. విమానయాన సంస్థలు సైతం టికెట్ ధరలను మధ్యతరగతి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చాయి. ప్రస్తుతం దేశీయ ప్రయాణికుల సంఖ్య పరంగా ప్రపంచంలో భారత్ మూడో స్థానంలో ఉంది. డిమాండ్?ను దృష్టిలో ఉంచుకొని విమానయాన సంస్థలు సైతం ఆ మేరకు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. విమాన సర్వీసుల సంఖ్య పెంచడంతో పాటు కొత్త విమానాలను కొనుగోలు చేస్తున్నాయి. కేంద్రం సైతం ఈ మేరకు విమానాశ్రయాల సంఖ్య పెంచుతూ వస్తోంది. ఉడాన్ పథకంలో భాగంగా విమానాశ్రయాలను 74 నుంచి 164కు పెంచింది.కొత్తగా మరికొన్ని విమానాశ్రయాలు : వైమానిక రంగం వల్ల హైదరాబాద్?కు లాభం చేకూరనుంది. ఇప్పటికే ఇక్కడ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఉంది. కొత్తగా వరంగల్ మామునూర్?లో విమానాశ్రయ కేంద్రానికి కేంద్రం అనుమతి ఇవ్వడంతో ఆ ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెంలోనూ విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరింది. హైదరాబాద్, బెంగళూర్ జాతీయ రహదారి మధ్యలో భూత్పూర్ - అడ్డాకుల మధ్య విమానాశ్రయం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా ఉంది. కేవలం విమానాశ్రాయాలే కాకుండా విమానాల మరమ్మతు నిర్వహణ కేంద్రాలకు డిమాండ్ ఉంది. దీంతో అంతర్జాతీయ సంస్థ అయిన సాఫ్రన్ ఇప్పటికే శంషాబాద్?లో మరమ్మతు, నిర్వహణ, ఓవర్ హాల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. "భారతీయ కంపెనీలకు ప్రపంచ వాణిజ్యరంగంలో మంచి అవకాశం వచ్చింది. దీనితో పాటు విదేశీ కంపెనీలకు సైతం భారత్?లో తమ కంపెనీలను నెలకొల్పేందుకు మంచి అవకాశం ఏర్పడింది. రానున్న దశాబ్దకాలం విమానయాన రంగానికి భారీ అవకాశాలు రానున్నాయి. ఇక్కడి ప్రజల్లో నైపుణ్యాలు పెరుగుతున్నాయి. విమానాయానికి తగిన విధంగా మౌళిక సదుపాయాలు మెరుగవుతున్నాయి. ఇలాంటి సమయాన్ని భారతీయ సంస్థలు వినియోగించుకోవాలి. విదేశీ విమాన రంగ సంస్థలతో భాగస్వాములు కావాలి. ఆ సంస్థల మార్కెట్ దేశంలో విస్తరించేలా చేయాలి." - జితేంద్ర గవాంకర్, శాఫ్రన్ ఇండియా సీఈఓ
పైలట్లకు కూడా భారీ డిమాండ్ : 2005లో 2.2కోట్ల మంది ప్రయాణికుల నుంచి ప్రస్తుతం 15.3కోట్ల ప్రయాణికులకు చేరుకుంది. డిమాండ్?ను దృష్టిలో ఉంచుకొని ఎయిర్ ఇండియా, ఎయిర్ బస్, శక్తి గ్రూప్స్, పవన్ హన్స్ ఇండియా లిమిటెడ్ లాంటి కంపెనీలు కొత్త విమానాల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. పైలట్లకు కూడా భారీగా డిమాండ్ ఏర్పడింది. ఇటీవల పైలట్లు, విమాన సిబ్బంది విషయంలో కేంద్రం నిబంధనలు విధించింది. పని విరామం విషయంలో రూపొందించిన నిబంధనలు ఎట్టి పరిస్థితుల్లోనూ పాటించాలని విమానయాన సంస్థలను డీజీసీఏ ఆదేశించింది. దీనికి తోడు కొత్త విమానాలు సైతం అందుబాటులోకి వస్తుండటంతో పైలట్లకు భారీగా డిమాండ్ పెరిగింది.మరింతగా ఉపాధి అవకాశాలు : ఓ అంతర్జాతీయ సంస్థ నివేదిక ప్రకారం భారత్?కు రాబోయే 15ఏళ్లలో దాదాపు 30వేల మంది పైలెట్లు అవసరమవుతారని అంచనా. ప్రస్తుతం 10వేల మంది పైలట్లు అందుబాటులో ఉన్నారు. పైలట్ శిక్షణ పూర్తి చేసిన వాళ్లకు మంచి డిమాండ్ ఉంది. విమాన నిర్వహణ, మర్మమతు రంగంతో పాటు విమానం డోర్లు, సీట్లు తయారు చేసే కంపెనీలకు అవకాశాలు పెరుగుతాయి. ఇది వరకు విమానంలో సీట్లు, డోర్లు వంటి వస్తువులన్నీ విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి ఉండేది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతోనే ప్రస్తుతం డోర్లు, సీట్లను బెంగళూరు, హైదరాబాద్ కేంద్రంగా తయారవుతున్నాయి. దీనివల్ల ఇంజనీర్లు, సిబ్బందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయి.మన ఎయిర్?లైన్స్? విమానాలను కొంటున్నాయి. దీంతో ఈ రంగంలో ఉపాధి పెరుగుతుంది. ఉదాహరణకు ఒక విమానాన్ని కొనుగోలు చేస్తే దానికి సరిపోయినంత మందిని ఉద్యోగంలో నియమించుకోవాల్సి ఉంటుంది. రానున్న పదేళ్లలో ఈ రంగంలో ఉపాధి భారీస్థాయిలో ఉండనుంది." - అవనీంధ్ర, పైలట్దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుండటంతో మధ్యతరగతి ప్రజల ఆదాయం పెరుగుతోంది. ప్రయాణంలో సౌలభ్యం దృష్ట్యా విమాన ప్రయాణంపై ఆసక్తి చూపిస్తుండటంతో ఈ రంగానికి ఎంతో అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఆ మేరకు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి.

# 17 లక్షల ఏళ్ల క్రితం నిర్మించిన 'రామసేతు'- ఇప్పటికీ సముద్రం అడుగున ఉందా?



విజయ ఏకాదశి. త్రేతాయుగంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం ఇదే రోజున శ్రీరాముడు లంకానగరంపై దండెత్తడానికి బయల్దేరాడు. శ్రీ వాల్మీకి రామాయణం ప్రకారం ఇదే రోజున సముద్రపై శ్రీరాముడు వానరసేన సహాయంతో నిర్మించిన రామసేతు పూర్తయింది. ఈ సందర్భంగా పురాణాలలో వివరించిన రామసేతు నిజంగా ఉందా? లేకుంటే ఇది కల్పన మాత్రమేనా! పురాణాలు ఏమి చెబుతున్నాయి? శాస్త్రజ్ఞులు ఏమి చెబుతున్నారు? తదితర ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**శ్రీరామ వనవాసం**

త్రేతాయుగంలో దశరథ మహారాజు జ్యేష్ఠ పుత్రుడైన శ్రీరాముడు పితృవాక్య పరిపాలన కోసం 14 సంవత్సరాలు తన ధర్మపత్ని సీతాదేవి, ప్రియ సోదరుడు లక్ష్మణునితో కలిసి వనవాసానికి వెళ్తాడు. దండకారణ్యంలో జనస్థానంలో రావణాసురుడు మాయోపాయంతో సీతాదేవిని అపహరిస్తాడు. సీతాదేవిని అన్వేషిస్తూ శ్రీరాముడు అనేక ప్రాంతాలు తిరుగుతూ కిష్కింధకు చేరుతాడు. అక్కడ వానర రాజు సుగ్రీవునితో మైత్రి చేసుకుని వానర వీరుడు ఆంజనేయుని సహాయంతో సీతమ్మ జాడను కనిపెడతాడు.

**రామసేతు నిర్మాణం**

లంకలో రావణుని చెరలో ఉన్న సీతాదేవిని క్షేమంగా తిరిగి తీసుకు రావడం కోసం శ్రీరాముడు వానర సేన సహాయంతో సముద్రంపై వారధి నిర్మిస్తాడు. అదే రామసేతు! త్రేతాయుగంలో మాఘ బహుళ ఏకాదశి రోజు ఈ వారధి నిర్మాణం పూర్తయి రాముడు లంకపై దండెత్తడానికి బయలుదేరుతాడు. అందుకే ఈ ఏకాదశికి విజయ ఏకాదశి అని పేరు వచ్చింది. అయితే రాముడు నిర్మించిన రామసేతు ఇప్పటికీ సముద్రం అడుగున భద్రంగా ఉండటాన్ని గమనించవచ్చు. ఇందులో వాస్తవేలేమిటో ఇప్పుడు చూద్దాం.

**రామసేతు ఉనికి నిజమే!**

తమిళనాడులోని రామేశ్వరంకు సమీపంలోని పంబన్ దీవికి, శ్రీలంకలోని మన్నార్ దీవికి మధ్య సముద్రంలో ఉండే వంతెన రామసేతు. భారతీయులు దీనిని రామసేతు అని పిలిస్తే, శ్రీలంక ప్రజలు మాత్రం అడాంగ పాలం అని అంటారు. దీనినే ఆడమ్స్ బ్రిడ్జి అని కూడా పిలుస్తారు. పురాణాల ప్రకారం రామాయణంలోని యుద్ధకాండలో రామసేతు ప్రస్తావన ఉంది. ఈ వారధి వయసు 17 లక్షల సంవత్సరాల ఉండవచ్చునని పురావస్తు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు.

**సముద్రగర్భంలో రామసేతు**

క్రీస్తుశకం 9వ శతాబ్దం వరకు పర్షియన్లు ఈ వంతెనను 'సేతు బంధై' అని పిలిచేవారు. రామేశ్వరంలోని ఆలయ రికార్డుల ప్రకారం 1480 వరకు తుఫాను వల్ల ధ్వంసమయ్యే వరకు సముద్ర మట్టానికి పైన ఉండేది. తరువాత ఇది సముద్రంలో మునిగి పోయింది.
శాస్త్రవేత్తలు ఏమంటున్నారు?
ఇస్రోకు చెందిన జోధ్‌పూర్, హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల ప్రకారం భారత్, శ్రీలంక మధ్య రామసేతు కాల్పనికం కాదని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ప్రకటించింది. ఎందరో హిందువుల విశ్వాసానికి ఇది ఊతమిచ్చింది.

**సున్నపురాతి నిర్మాణం**

భారత్‌లోని తమిళనాడు శ్రీలంక మధ్య 29 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ వంతెన ఎత్తు సముద్ర గర్భం నుంచి 8 మీటర్లు ఉన్నట్లు నిర్ధారించారు. రామేశ్వరం ద్వీపానికి ఆగ్నేయంగా ఉన్న ధనుష్కోడి నుంచి శ్రీలంక మన్నారు ద్వీపంలోని తలైమన్నార్ వాయవ్య దిశ వరకు విస్తరించి ఉందని తెలిపింది. దీనిని సున్నపురాతితో నిర్మించారని, ప్రస్తుతం ఈ సేతువు 99.98 శాతం నీటిలో మునిగిందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.

**విజయ సిద్ధి**

శ్రీరాముడు స్వయంగా నిర్మించిన రామసేతు దర్శించడానికి ప్రస్తుతం వేలాది మంది యాత్రికులు రామేశ్వరం ద్వీపానికి తరలి వెళ్తున్నారు. ఈ విజయ ఏకాదశి రోజు శ్రీరాముడు నిర్మించిన రామసేతును దర్శించినా, స్మరించినా విజయం ప్రాప్తిస్తుందని విశ్వాసం.

**జైశ్రీరామ్!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# పక్కా నీటి ప్రణాళికలే మేలు !



పోలవరం సహా అనేక ప్రాజెక్టులు ఇంకా పూర్తికాలేదు. పోలవరం పన్నెండేళ్లుగా నానుతోంది. నాలుగైదే ళ్లలో పూర్తి చేయాల్సిన ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదు. ఏయేటి కాయేడు నిర్మణ ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. రాయలసీమతో సహా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటి గురించి పట్టించుకోకుండా కొత్తగా నల్లమలసాగర్ పేరుతో చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టడం వెనక పెద్ద వ్యూహం ఉండివుంటుంది. తెలంగాణలో కూడా కాళేశ్వరంను తిడుతూ రెండేళ్లుగా కాలయాపన చేస్తూ వస్తున్నారు. ఎన్నికల్లో గెలవడంతో తమకు ప్రజల మద్దతు ఉందని చెప్పుకోవడం ద్వారా ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇక్కడా అనేక ప్రాజెక్టులు పూర్తి కావాల్సి ఉంది. వాటిని పూర్తి చేసేందుకు రేవంత్ ప్రభుత్వం సంకల్పం ప్రకటించాలి. అంతే తప్ప ఎంతసేపు ఎన్నికలు, ఫలితాలు వంటివాటితో పొంగిపోరాదు. నీటిని వాడుకోవడం ఎలా అన్న దానిపై ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కసరత్తు చేయాలి. వ్యవసాయరంగంలో విప్లవం సాధించా లంటే నీటి యాజమాన్యం కూడా ముఖ్యం. ఇకపోతే రెండేళ్ల యినా చేయాల్సిన పనులు చేయకుండా ఎంతసేపు జగన్‌ను ఆడిపోసుకోవడంతోనే కలం గడిపేస్తున్నారు. అలాగే 2027 జూన్ కంటే ముందే పోలవరం జాతికి అంకితం చేస్తామన్నది తొలి కార్యాచరణ కావాలి. ఆ ప్రాజెక్టు పూర్తి చేశాక నదుల అనుసంధానం చేపడతా మని, పోలవరం నుంచి నీటిని నల్లమల సాగర్‌కు తీసుకెళ్తామని పేర్కొన్నారు. పెండింగ్ ప్రాజెక్టులపై ప్రాధాన్యత ఇవ్వకుండా లేని ప్రాజెక్టుతో వివదాలు సృష్టించడం, కేంద్రంపై ఒత్తిడి తేవడం వంటివన్నీ అనవసర విన్యాసాలు తప్ప మరోటికాదు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్యతో ముందుకు సాగాల్సిన అసవరం ఉంది. ఒకప్పుడు తాను ఉమ్మడి ఎపికి సిఎంగా చేశానని గుర్తించి చంద్రబాబు నడవాల్సి ఉంది. అంతేగాక వివాదాస్పదంగావున్న నల్లమల సాగర్ మాట ఇప్పుడు చెప్పడం ద్వారా తెలుగు రాష్ట్రాల మధ్య సఖ్యత, సౌభ్రాతృత్వానికి ఇబ్బందులు తెచ్చుకోవడమే అవుతుంది. అంతేగాక తక్కువ ఖర్చుతో సత్వర ఫలితాలి చ్చే పెండింగ్ ప్రాజెక్టుల్ని పూర్తి చేయడం అవసరం. కానీ అలా జరగడం లేదు. ఇకపోతే ÷ూష్ట్రంలో నీటి వినియోగానికి సంబంధించి కొత్త పాలసీ తీసుకువస్తున్నట్టు కథనాలొచ్చాయి. ప్రస్తుతం విద్యుత్ రంగంలో అమల్లో ఉన్న రెగ్యులేటరీ కమిషన్‌లా నీటి వినియోగానికి కూడా ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కూడా వచ్చింది. గతంలోనే ప్రపంచబ్యాంకు సాగు నీటికి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయాలని ఆదేశించడం, అందులో భాగంగా సాగునీటి మీటర్ల ఏర్పాటుకు ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విఫలయత్నం చేసిన విషయాలు ప్రజల స్మృతి పథం నుండి ఇంకా తొలగిపోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేయడం అన్నదాతలతో సర్కారు కయ్యం తెచ్చుకోవడమే అవుతుంది. నీటి సరఫరాకు చేస్తున్న ఖర్చుకు తగ్గట్టుగా ప్రజల నుండి వసూలు చేసే పన్నులు ఉండేలా చూడటం కూడా పాలసీలో భాగమంటు న్నారు. యూజర్ ఛార్జీలు వసూలు చేయకపోతే భవిష్యత్ నిర్వహణ కష్టం అవుతుందని తొలుత పరిశ్రమల తో ప్రారంభించి, ఆ తరువాత అందరికీ దీనిని విస్తరించే అవకాశం ఉందని సమాచారం. అంతకన్నా ముఖ్యం గా నీటి వినియోగ ప్రాధాన్యతల్లోనూ సర్కారు మార్పులు చేయబోతున్నదని వస్తున్న వార్తలు ఆందోళన కరం. ప్రతి ఎకరాకు సాగునీరందేలా సాగునీటి సంఘాలు కృషి చేయాలని అమరావతిలో నిర్వహించిన నీరు-ప్రగతి, జలహారతి సాగునీటి సంఘాల భాగస్వామ్యం కార్యక్రమంలో సిఎం చంద్రబాబు సూచించడం మంచిదే! అలాగే ఈ ఏడాది నుంచి ఖరీఫ్ సాగును ముందస్తుగా ప్రారంభించాలని తుపానుల వల్ల పంటలు దెబ్బతినకుండా రైతులను సన్నద్ధం చేయాలని, కాల్వలకు మే 15 కల్లా నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించడం స్వాగతించదగినది. 'వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోవాలని, పరిగెత్తే నీటిని నడిపించాలి, నడిచే నీటిని నిలబెట్టాలి, నిలిచిన నీటిని భూగర్భ జలాలుగా మార్చి భూమినే జలాశయంగా మార్చాలి' అని చెప్పడం బాగానే వుంది. రాష్ట్రంలో గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి 40 నదులు, 38 వేల చెరువులు ఉన్నాయని, వీటన్నిటిలో 1,300 టిఎంసిలకు పైగా నీటిని నిల్వ చేసుకోగలమనీ, ఈ ఏడాది 862 టిఎంసిల నీళ్లు మన జలాశయాల్లో నిల్వ ఉన్నాయని వాస్తవాలు వివరించారు. వరిసాగు తగ్గించి ఎక్కువ మంది రైతులు ఉద్యాన పంటలు, తృణ ధాన్యాల వైపు దృష్టి సారించాలనడం పంటల సరళిని ఏకపక్షంగా మార్చడం మంచిదే అయినా భూములు, నీటి అనుకూలత వంటి విషయలను రైతులతో చర్చిస్తే మంచిది. పంటల సరళిలో మార్పు ఎంతో ప్రణాళికాబద్ధంగా జరగాలే తప్ప హడావుడిగా చేయరాదు. ఆయా పంటల సాగుకు భూసార అనుకూలతలు, నీటిపారుదల సౌకర్యాల లభ్యత లేదా కొరత, పంటల ఉత్పత్తుల వినియోగం, నిల్వ అవకాశాలు, మార్కెట్ పరిస్థితులు వగైరా అనేక అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశాకనే నిర్ధారించుకొని, అవసరమైన ప్రోత్సాహకాలిచ్చి అన్నదాత లను అటువైపు మళ్లించవలసి వుంటుంది. కానీ ఆ తరహా ఆలోచనలు, తగిన సన్నాహాలు చేయకుండా ఇటువంటి సలహాలివ్వడం రాష్ట్రానికి శ్రేయస్కరం కాదు. ఇప్పటికే ప్రభుత్వం పంటలకంటే పరిశ్రమలకు, జెన్‌కో అధ్వర్యంలోని జల విద్యుత్ కన్నా కార్పొరేట్లు తెస్తున్న పంప్డ్ హైడ్రో ప్రాజెక్టులకూ మొగ్గ చూపుతున్న వైనం ద్యోతకమవుతోంది. ఈ నేపథ్యంలో కొత్తగా తెచ్చే జల విధానం పై ఎవరికైనా సందేహాలు కలగడం సహజం. ఏదిఏమైనా అంతర్జాతీయ జల సూత్రాల ప్రకారం ప్రజలకు తాగు నీరు, పంటలకు సాగు నీరు, జల విద్యుత్, ఆ తరువాతనే పరిశ్రమలు, ఇతర అవసరాలనే ప్రాధాన్యత క్రమానికి లోబడి ప్రభుత్వం వ్యవహరించడం సబబుగా ఉంటుంది. ఉన్ననీటి వనరులను వాడుకోవడం, అసవరమైన పంటలను పండించడం, రైతులకు లాభాలు చేకూర్చడం అన్నది ఓ ప్రణాళికా బద్ధంగా సాగాల్సిన విషయం. ఇందకు ప్రణాళికలు రచించి ముందుకు సాగితే మంచిది. అది వ్యవసాయపరంగా విప్లవాత్మకంగా మారుతుందనడంలో సందేహం లేదు.

# రష్యా నిర్ణయంపైనే బంగారం ధరలు

**డాలర్‌తో వాణిజ్యం కొనసాగితే**

**తగ్గనున్న పసిడి**

**అంతర్జాతీయ నిపుణుల వెల్లడి**





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16:** అంతర్జాతీయ పరిస్థితులు బంగారాన్ని కంట్రోల్ చేస్తున్నాయి. రష్యా రూబుల్‌తో వ్యాపారం కారణంగా పరిస్థతి దిగజారిందని అంటున్నరు. తిరిగి రష్యా డాలర్‌తో వ్యఆరాన్ని పునరుద్దరిస్తేనే బంగారం రేట్లు దిగి వస్తాయని అంటున్నారు. బంగారం అంటే ఇష్టపడేవారికి పండగలాంటి అంచనాను నిపుణులు వెలువరించారు. ఇప్పుడు 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.లక్షన్నర పైగా ఉండగా, ఇది రూ.లక్ష లోపునకు రావచ్చని.. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 5,000 డాలర్ల వద్ద కదలాడుతుండగా, 3,000 డాలర్లకు దిగిరావచ్చని అంచనా వేస్తున్నారు. రష్యా కనుక అమెరికా డాలర్లలో వాణిజ్యాన్ని పునఃప్రారంభించినప్పుడే, ఇది జరుగుతుందని పేర్కొంటున్నారు. అంతర్జాతీయ విపణికి అనుగుణంగా దేశంలో గతేడాది బంగారం, వెండి ధరలు శరవేగంగా దూసుకెళ్లాయి. ఏడాది వ్యవధిలోనే బంగారం ధర 70 శాతానికి పైగా పెరిగి, గత నెలలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1.80 లక్షలకు మించి గరిష్ఠస్థాయిని తాకినా, ప్రస్తుతం రూ.1.59 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయంగానూ ఔన్సు బంగారం ధర 5600 డాలర్లపైకి వెళ్లినా, మళ్లీ ఇప్పుడు 5000 డాలర్ల దగ్గర ట్రేడ్ అవుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించాక, అంతర్జాతీయ అనిశ్చితులు పెరగడంతో, సురక్షితమని భావిస్తూ బంగారంపైకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండటమే ధరల వృద్ధికి కారణం. ఆ రెండు దేశాల మధ్య శాంతి చేకూర్చాలని, వచ్చే జూన్ కల్లా యుద్ధాన్ని నిలిపివేయాలనే లక్ష్యంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉన్నారు. ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో ఆయన సంప్రదింపులు జరిపారు. రష్యా చమురు కొనకుండా, భారత్ సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధించడంతో, రష్యా కూడా దారికి వస్తున్న సూచనలున్నాయి. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పునరుద్ధరించుకునేందుకు, అమెరికా డాలర్లలో వాణిజ్యం నిర్వహించేందుకు రష్యా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తా ఏజెన్సీ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీలు తేవాలన్న బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల సన్నాహాలకు ఇది పెద్ద ఎదురుదెబ్బే. రష్యా కనుక అంతర్జాతీయ వాణిజ్య సెటిల్‌మెంట్లను డాలర్లలో నిర్వహిస్తే, అమెరికా కరెన్సీకి ఊపొస్తుంది. పసిడిపై పెట్టుబడులు మళ్లీ డాలర్‌కు చేరతాయి. అప్పుడు కేంద్రబ్యాంకులూ బంగారం కొనడం ఆపేస్తాయి. అంతర్జాతీయ పసిడి నిల్వల్లో 20 బ్రిక్స్ దేశాల వద్దే ఉన్నాయని అంచనా. బ్రిక్స్ దేశాలతో అనుబంధం ఉన్న దేశాల నుంచే, అంతర్జాతీయ పసిడి ఉత్పత్తిలో 50 వాటా ఉంది. ఇప్పుడీ దేశాలన్నీ బంగారాన్ని ఉత్పత్తి చేస్తున్నా, అతి తక్కువగా మాత్రమే విక్రయిస్తున్నాయి. ధరలు పెరిగేందుకు ఇదీ కారణమై ంది. ఇప్పుడు మళ్లీ డాలర్‌కు మద్దతు పెరిగితే, అమెరికా బాండ్లకు గిరాకీ వస్తుంది. అందువల్ల బంగారంపై పెట్టుబడులు ఉపసంహరించడం ప్రారంభిస్తే ఔన్సు ధర 2027 ఆఖరుకు 3,000 డాలర్లకు దిగిరావ్చని సెబీ నమోదిత మార్కెట్ నిపుణులు అనుజ్ గుప్తా, అమిత్ గోయల్ వంటివారు పేర్కొంటున్నారు. ఇదే జరిగితే దేశీయంగా 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.90, 000-1, 00,000 వద్ద స్థిరపడొచ్చని అంచనా వేస్తున్నారు.




# వరాహనది ఉత్తరవాహిని తీరంలో భక్తుల సందడి

**ఏర్పాట్లను పర్యవేక్షించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు**

**అనకాపల్లి,ఫిబ్రవరి16:** మహాశివరాత్రిని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా బలిఘట్టంలో పవిత్ర ఉత్తర వాహిని తీరానికి సోమవారం భక్తులు పోటెత్తారు. ఆదివారం రాత్రి జాగరణ చేసిన భక్తులంతా సోమవారం పుణ్యస్నానాలు ఆచరించేందుకు వరాహనది ఉత్తర వాహిని తీరానికి భారీగా విచ్చేశారు. అనంతరం వారంతా బలిఘట్టం బ్రహ్మ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం పుణ్యస్నానాలకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్వయంగా పాల్గొని భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు.


# రాజస్థాన్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

**● ఏడుగురు వ్యక్తుల సజీవ దహనం**



**జయపుర,ఫిబ్రవరి16:** రాజస్థాన్‌లో భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఏడుగురు సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవారుజామున భివాడీలోని ఓ రసాయన ఫ్యాక్టరీలో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. అనంతరం భారీ పేలుళ్లు సంభవించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని కర్మాగారాల్లో పని చేస్తున్నవారిని ఖాళీ చేయించామన్నారు. ఈ ప్రమాదంలో సజీవదహనమైన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసినట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు కార్మికులు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత రావాల్సిఉంది. ప్రమాదంలో రూ.లక్షలు విలువ చేసే వస్తువులు, యంత్రాలు బూడిదయ్యాయన్నారు. ఫ్యాక్టరీలో నిల్వ చేసిన గ్యాస్ సిలిండర్లు పేలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు అనుమానం వ్యక్తంచేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. అగ్ని ప్రమాదంలో ఏడుగురు మృతి చెందడంపై ప్రధాని నరేంద్ర మోదీ (ఖఓ ఓనీటతి) విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ దిగ్భ్రాం÷-రతి వ్యక్తంచేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు.

# అహోబిలంలో నేడు కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం



**నంద్యాల,ఫిబ్రవరి16:** ప్రసిద్ధ వైష్ణవ క్షేత్రం అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమంజనం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 17వ తేదీన మంగళవారం నాడు దర్శనాలు నిలిపివేయనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు దర్శనాలు ఉండవని భక్తులు గమనించాలని కోరారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా ఆలయ గర్భగుడిలో సుగంధ ద్రవ్యాలతో శుద్ధి కార్యక్రమం ఉంటుందని సీఏవో పేర్కొన్నారు.

# గట్టు మల్లన్న గుట్టపై అగ్ని ప్రమాదం


**మంచిర్యాల్ జిల్లా,ఫిబ్రవరి :16** జైపూర్ మండలంలోని వేలాల గుట్టపై ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా గట్టు మల్లన్న జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ క్రమంలో అనుకోకుండా అడవిలో మంటలు చెలరేగాయి. జాతర నేపథ్యంలో రాత్రి విధుల్లో ఉన్న వేలాల బీట్ అధికారి శ్రీధర్ వెంటనే అప్రమత్తమై పరిస్థితిని గమనించి, సిబ్బందితో కలిసి ఫైర్ బ్లోయర్ ద్వారా మంటలు అదుపు చేసి, ప్రమాదాన్ని నివారించారు. ఈ ఘటనపై ఎఫ్ఎస్ఓ భగవంత్ రావు స్పందిస్తూ, మంటలు అదుపు చేయకపోతే అడవికి భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని,అలాగే జాతరకు వచ్చిన భక్తులకు అనుకోని విధంగా ఇబ్బందులు ఎదురయ్యేవని తెలిపారు. అటవీశాఖ అధికారులు భక్తులను అప్రమత్తం చేస్తూ, అడవిలో వంటలు చేసిన తర్వాత మంటలను పూర్తిగా ఆర్పి సహకరించాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని సూచించారు.



## వెన్ను నొప్పితో బాధపడుతున్నారా.. అయితే గుమ్మడి గింజలను రోజూ తినండి..

మారిన మన జీవనశైలి కారణంగా మనలో చాలా మంది వెన్నునొప్పితో బాధపడుతున్నారు. ఎక్కువ సమయం కూర్చొని పని చేయడం, ట్రాఫిక్ లో ఎక్కువ సమయం వేచి ఉండడం, సరైన వ్యాయామం చేయకపోవడం వంటి వివిధ కారణాల వల్ల మనలో చాలా మంది వెన్నునొప్పితో బాధపడుతున్నారు.మారిన మన జీవనశైలి కారణంగా మనలో చాలా మంది వెన్నునొప్పితో బాధపడుతున్నారు. ఎక్కువ సమయం కూర్చొని పని చేయడం, ట్రాఫిక్ లో ఎక్కువ సమయం వేచి ఉండడం, సరైన వ్యాయామం చేయకపోవడం వంటి వివిధ కారణాల వల్ల మనలో చాలా మంది వెన్నునొప్పితో బాధపడుతున్నారు. వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య కారణంగా చాలా మంది బలహీనంగా తయారవుతున్నారు. వెన్నునొప్పి సమస్యకు వైద్య చికిత్స అవసరమే అయినప్పటికీ కొన్నిసార్లు సరైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా కూడా మనం ఈ సమస్య నుండి బయటపడవచ్చు. వెన్నునొప్పితో బాధపడే వారు ఆహారంలో గుమ్మడి గింజలను చేర్చుకోవడం ద్వారా ఈ సమస్య నుండి బయటపడవచ్చని వైద్యులు చెబుతున్నారు. వెన్నునొప్పిని తగ్గించడంలో గుమ్మడి గింజలు ప్రభావవంతంగా పని చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల వెన్నునొప్పి సమస్య నుండి సులభంగా బయటపడవచ్చని వారు తెలియజేస్తున్నారు. వెన్నునొప్పిని తగ్గించడంలో గుమ్మడి గింజలు ఏ విధంగా మనకు సహాయపడతాయో ఇప్పుడు తెలుసుకుందాం.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..గుమ్మడి గింజలల్లో మెగ్నీషియం ఎక్కువగా ఉంటుంది. కండరాలు, నరాలను శాంతపరిచే స్వభావం కలిగి ఉంటుందని మెగ్నీషియంను రిలాక్సేషన్ మినరల్ అని కూడా పిలుస్తారు. గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల మనకు తగినంత మెగ్నీషియం లభిస్తుంది. దీంతో కండరాల ఉద్రిక్తత తగ్గి నడుము దిగువ భాగంలో అసౌకర్యం తగ్గుతుంది. అలాగే దీర్ఘకాలిక వాపు కూడా నడుము నొప్పిని కలిగిస్తుంది. గుమ్మడిగింజల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో మంటను, వాపును తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వాపు తగ్గడం వల్ల నొప్పి, అసౌకర్యం వంటివి కూడా తగ్గుతాయి. గుమ్మడి గింజలు ఒమెగా 3 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటాయి. ఈ ఆమ్లాలు వాటి శోథ నిరోధక లక్షణాలకు ప్రసిద్ధి చెందాయి. ఈ కొవ్వులు కీళ్లను దృఢంగా చేయడంతో పాటు వాపు, నొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తాయి. కనుక నడుము నొప్పితో బాధపడే వారు ఈ గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇన్ఫెక్షన్లకు చెక్..గుమ్మడి గింజల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మొత్తం ఆరోగ్యా నికి మేలు కలుగుతుంది. కణజాలం కూడా బలంగా తయారవుతుంది. ఇక కండరాలు బలంగా తయారవ్వడానికి, కండరాల మరమ్మత్తుకు ప్రోటీన్ చాలా ముఖ్యమైంది. గుమ్మడి గింజలు మొక్క ఆధారిత ప్రోటీన్ ను మనకు అందిస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల వెన్నెముక బలంగా తయారవ్వడంతో పాటు కండరాల మరమ్మత్తు కూడా సక్రమంగా జరుగుతుంది. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్‌లు కూడా వెన్నునొప్పికి కారణమవుతాయి. గుమ్మడి గింజల్లో జింక్ అధికంగా ఉంటుంది. వీటిని తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో ఇన్ఫెక్షన్ లు మన దరి చేరకుండా ఉంటాయి. ఈ విధంగా గుమ్మడి గింజలు వెన్ను నొప్పిని తగ్గించడంలో మనకు ఎంతో సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు. వీటిని రోజూ గుప్పెడు మోతాదులో తీసుకోవడం వల్ల వెన్నునొప్పి తగ్గడంతో పాటు మొత్తం ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. వీటిని నేరుగా పచ్చిగా తీసుకోవచ్చు.అలాగే పెరుగు, ఓట్ మీల్, సలాడ్ వంటి వాటిపై చల్లుకుని తీసుకోవచ్చు.

## అయ్ బాబోయ్.. డయాబెటిస్ ఉన్నవారికి వినికిడి సమస్య తలెత్తుతుందా?



డయాబెటిస్ లేదంటే అధిక రక్తపోటు (హై బిపి) ఉంటే గుండె, మూత్రపిండాలు, కళ్ళకు సంబంధించిన వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుందన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. కానీ దీనివల్ల వినికిడి లోపం కూడా వస్తుందని మీకు తెలుసా? డయాబెటిస్ ఉంటే వినికిడి సామర్థ్యం తగ్గుతుందా అనే దానిపై చాలా మందికి సందేహం..ఎవరికైనా డయాబెటిస్ లేదంటే అధిక రక్తపోటు (హై బిపి) ఉంటే గుండె, మూత్రపిండాలు, కళ్ళకు సంబంధించిన వ్యాధులు వచ్చే ప్రమాదం పొంచి ఉంటుంది. ఇది సాధారణంగా అందరికీ తెలిసిన విషయమే. కానీ దీనివల్ల వినికిడి లోపం కూడా వస్తుందని మీకు తెలుసా? డయాబెటిస్ ఉంటే వినికిడి సామర్థ్యం తగ్గుతుందా అనే దానిపై చాలా మందికి సందేహం ఉంటుంది. అంతేకాకుండా వృద్ధాప్యం తర్వాత ఈ రకమైన సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కానీ ఇది నిజమేనా అనే సందేహం కూడా ఉంది. అందుకే ఢిల్లీలోని మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీలోని ఇఎన్‌టి విభాగం అధిపతి ప్రొఫెసర్ డాక్టర్ రవి మెహర్ దీనిపై మరింత సమాచారం అందించారు. ఈ వ్యాధులు వినికిడి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయా?డయాబెటిస్ లేదా అధిక రక్తపోటు.. ఈ రెండు వ్యాధులు కొన్ని సందర్భాల్లో వినికిడిని దెబ్బతీస్తాయి. ఈ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు శబ్దాలను స్పష్టంగా వినలేరని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఎక్కువ కాలం చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్న డయాబెటిస్ రోగులు వారి శరీరంలోని నరాలను దెబ్బతీస్తారు. ఇది చెవి లోపల శ్రవణ నరాలను కూడా ప్రభావితం చేస్తుంది. అధిక చక్కెర స్థాయిలు చెవిలోని నరాలలో వాపును కూడా కలిగిస్తాయి. కానీ ఈ సమస్య ప్రతి డయాబెటిక్ రోగిలో కనిపించదు. ఇది ప్రధానంగా వృద్ధులలో, చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారిలో సంభవిస్తుంది. అధిక రక్తపోటు చెవులకు హాని కలిగిస్తుందా? అధిక రక్తపోటులో సాధారణంగా ప్రమాదం తక్కువగా ఉంటుంది. కానీ రక్తపోటు నియంత్రించకపోతే లేదా అకస్మాత్తుగా పెరిగితే అది వినికిడి లోపానికి దారితీస్తుంది. దీనిని ఆకస్మిక వినికిడి లోపం అంటార. అయితే అలాంటి సందర్భాలు చాలా అరుదు. కానీ ఎవరికైనా డయాబెటిస్‌తోపాటు అధిక రక్తపోటు కూడా ఉంటే ప్రమాదం మరింత పెరుగుతుంది.ఏ లక్షణాలను విస్మరించకూడదు?సంభాషణ సమయంలో ఇబ్బంది ఫోన్‌లో స్పష్టంగా వినలేకపోవడం టిన్నిటస్ (చెవుల్లో మోగుతున్న శబ్దం) స్పష్టంగా వినడానికి ఫోన్ వాల్యూమ్ పెంచాల్సి వస్తే ఈ లక్షణాలు మీలో కూడా కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. మీ వినికిడి సామర్థ్యం తగ్గుతోందో లేదో తెలుసుకోవడానికి వైద్యుడు మీ చెవులను పరీక్షించి అసలు సమస్యను వెల్లడిస్తాడు. ఈ సమస్యను సకాలంలో పరిష్కరించినట్లయితే నష్టాన్ని నివారించవచ్చు. ప్రారంభ దశలో మందులు, చికిత్సతో నయం చేయవచ్చని వైద్య నిపుణులు అంటున్నారు.

# భైంసా మున్సిపాలిటీలో చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నికలకు జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణ





**పీబ్రవరి 16** భైంసా పట్టణం లోని రాజ్యాంగబద్ధ ప్రక్రియకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మూడు మున్సిపాలిటీలో ఈరోజు ప్రమాణస్వీకారాలు, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ భైంసా మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ క్రమంలో గెలుపొందిన వారందరూ ఈరోజు ప్రమాణస్వీకారం చేయనుండగా, అనంతరం చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించబడనుంది. ఈ పక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా సాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు అమలు చేయబడ్డాయి. ఇదే విధంగా జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ప్రజలు ప్రలోభాలకు లోనుకాకుండా రాజ్యాంగబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించినట్లే, అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐ పి ఎస్ భైంసా మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు మున్సిపల్ చైర్మన్--వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తుందని తెలిపారు.

# అఖండ శివ రామ సప్తాహ ముగింపు





**పీబ్రవరి 16 :**భైంసా మండలం కేంద్రం లోనివాలెగాం గ్రామం యందు శివాలయం మండపంలో వి డీసీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అఖండ శివ రామ సప్తహ శ్రీ కైలాష్ మహారాజ్ డొంగర్గం మరియు యల్ మరోతి రావ్ ఎస్ బజరంగ్ యల్ బక్కన శంకర్ జె గంగాధర్ సర్పంచ్ కాంబ్లె అశోక్ వీడీసీ చేర్మెన్ మోహన్ రెడ్డి ప్రసాద దాత రమణ రెడ్డి కొనసాగుతుంది. సప్తహలో భాగంగా కాగడ హారతులతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర ఫరాయణ్ నిర్వహించారు. సోమవారం అఖండ శివ రామ సప్తవా ముగుస్తుందని పేర్కొన్నారు. 13సంవత్సరాల నుండి గ్రామస్తులు ఐక్యంగా సప్తహను నిర్వహిస్తూన్నారు. గ్రామంలోని ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంలో అఖంద శివ రామ సప్తహ కీలకంగా మారుతుందన్నారు. అదేవిధంగా గ్రామస్తులందరూ ఐక్యంగా ఉంటూ భక్తి మార్గంలో పయనించడానికి అఖండ శివ రామ సప్తహ దోహదపడు తుందని పేర్కొన్నారు. భక్తులు ఉదయం సాయంత్రం సమయాల్లో హారతులతో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పవిత్ర ఆధ్యాత్మిక గ్రంథాల పారాయణం చేస్తూ ప్రజలకు సారాంశాన్ని వివరిస్తున్నారు. శోభాయాత్రలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. విధంగా భక్తులు సాంప్రదాయ 0బద్ధంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు కనువిందు చేశాయి. గ్రామ ప్రజలు ధన్యవాదములు తెలిపారు

# నిర్మల్ పూరపాలిక అధికార పీఠం కాంగ్రెస్ పార్టీ కైవాసం

### రాజకీయ చరిత్రలో భార్య భర్తలే చైర్మన్ వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నిక తీర్మానం



**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి :**నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయి జిల్లా కలెక్టర్ నియమించిన జిల్లా ఎన్నికల అధికారిగా పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల్ మున్సిపల్ ఎన్నికలో నూతనంగా ఎన్నికైన 42 మంది కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశానికి జనరల్ అబ్జర్వర్ వీరారెడ్డి హాజరయ్యారు. కోరం పూర్తి కావడంతో చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. చైర్‌పర్సన్‌గా అప్పాల కావ్య ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా కత్తి నరేందర్, బలపరిచిన వారిగా ఎం.డి. ఇమాన్ ఉల్లా ఉన్నారు. వైస్ చైర్‌పర్సన్‌గా అప్పాల గణేష్ చక్రవర్తి ఎన్నికయ్యారు. ప్రతిపాదకుడిగా తాజ్ ఉద్దీన్, బలపరిచిన వారిగా గొల్లా గోపినాథ్ ఉన్నారు. ప్రత్యేక అధికారి ఎన్నిక ఫలితాలను అధికారికంగా ప్రకటించి సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి.ఈ. హరి భువన్, తాహసిల్దార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణ రావు పాటిల్ తో స్వతంత్ర అభ్యర్థి మీర్జా ఇద్రిస్ బేగ్ భేటీ

**పీబ్రవరి 16**బైంసా మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థులు కలిసి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణ రావు పాటిల్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్వతంత్ర అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. బైంసా మున్సిపాలిటీ చైర్మన్‌గా తుమ్మల దత్తాత్రి, వైస్ చైర్మన్‌గా మీర్జా ఇద్రిస్ బేగ్ ఎన్నికకు మార్గం సుగమమైందని తెలిపారు. బైంసా ప్రజల అభివృద్ధి కోసం నూతనంగా ప్రమాణ స్వీకారం చేయబోయే పాలకవర్గ సభ్యులను ఆయన ఆశీర్వదించారు.



## పెద్ద శంకరంపేట మైనార్టీ లా సంఘం అధ్యక్షునిగా మహమ్మద్ హమ్మద్ హుస్సేన్.





**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ , పెద్ద శంకరంపేట.** పెద్ద శంకరంపేట మైనార్టీల సంఘం ఎన్నికలు పట్టణంలోని బాయికాడ పద్మయ్య ఫంక్షన్ హాల్ లో సంఘ సభ్యులు నిర్వహించుకున్నారు ఈ సంఘం అధ్యక్షుడిగా మహమ్మద్ అహ్మద్ హుస్సేన్ ఉపాధ్యక్షునిగా ఎండి ముక్కరాం ప్రధాన కార్యదర్శిగా మొహమ్మద్ ఇబ్రహీం సాహెబ్, లతోపాటు సహయా కార్యదర్శి ఇతర పదవులకు పలువురు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సభ్యులు, నహీం బుజ్జి ఎండి గోరెమియా ఆశరాఫ్ అహ్మద్ ఈ సూప్ బేకరీ అహ్మద్ నశీర్ షరీఫ్ నవాజ్ జియా పాషా మియా నజీర్ ఖురేషి రవాస్ ముల్తానీ అక్బర్ సాధం కురిసి యాదవ్ కురేసి బాజిత్ కురేసి ఖలీల్ మహమ్మద్ హుస్సేన్ బాబుమియా హుస్సేన్ కురేసి అహ్మద్ జావేద్ ఉమర్ ఫారూఖ్ ముద్దు ఇమ్రాన్ పాల్గొన్నారు

## ఘనంగా శకట బ్రహ్మోత్సవం (బండ్ల ఊరేగింపు.)









**పెద్ద శంకరంపేట** వైభవంగా ఉమా సంఘమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.. పెద్ద శంకరంపేట్.. మహాశివరాత్రి సందర్భంగా కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయం చెట్టు సోమవారం బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి ఎద్దుల బండ్ల ను భక్తులు సర్వంగ సుందరంగా రంగురంగుల చీరలు రవికలు తో మామిడి కొమ్మలతో కాషాయ జెండాలతో అలంకరించి భాజా భజంత్రీలతో యువకుల నృత్యాలతో స్వామివారి ఆలయం చెట్టు ప్రతిక్షణం నిర్వహించారు. ఉదయం ఆలయంలో ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఉదయం నుండే ఆలయ సమీపంలోని కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీడీవో క్రాంతికుమార్. ఈవో వెంకటరాములు. ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి రాయిని మధుసూదన్. కోశాధికారి రాజశేఖర్ రెడ్డి ఆయా గ్రామాలకు సర్పంచ్లు ఆలే కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెద్ద శంకరంపేట అల్లాదుర్గం రేగోడు ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి శంకర్ పోచయ్య. ఏఎస్ఐలు సంగమేశ్వర్ చంద్రమోహన్ పోలీస్ సిబ్బంది పోలీస్ సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.


## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలకు వికారాబాద్ క్రీడాకారులు సిద్ధం: శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 17** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రేపటి నుండి ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్న "4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్-2026" పోటీలకు చార్మినార్ జోన్ తరపున వికారాబాద్ జిల్లా నుండి ఎంపికైన క్రీడాకారులతో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో క్రీడాకారులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడికి లోనయ్యే పోలీస్ సిబ్బందికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో జిల్లా క్రీడాకారులు తమ ప్రతిభను చాటి, క్రమశిక్షణతో ఆడి జిల్లాకు, ఛార్మినార్ జోన్ కు మంచి పేరు తీసుకురావాలని తెలిపినారు..కేవలం గెలుపు ఓటములే ప్రధానం కాదని, క్రీడా స్ఫూర్తితో పాలుపంచుకోవడం ముఖ్యమని తెలిపినారు. జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతి క్రీడాకారుడికి ఆమె వ్యక్తిగతంగా అభినందనలు తెలియజేస్తూ, వారికి అవసరమైన అన్ని వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి గ్రూప్ ఫోటో షూట్‌లో పాల్గొని వారిలో నూతనోత్తేజాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఐ లు డేవిడ్ విజయ్ కుమార్, శ్రీశైలం, నాగరాజు,ఆర్ఎస్ఐ లు , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# పరిగి లో మున్సిపాలిటీ ఎలక్షన్లలో కాంగ్రెస్ జెండా ఎగరేసిన స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి










**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 17 పరిగి** మున్సిపాలిటీ ఎలక్షన్లో 18 వార్డుల జరిగిన ఎలక్షన్లలోని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు పోటా పోటీగా జరిగిన మున్సిపాలిటీ ఎలక్షన్లలో 8 కాంగ్రెస్ పార్టీ గెలిచారు 8 బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడం జరిగింది మిగిలిన రెండు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలవడంతో స్వతంత్ర అభ్యర్థులు ఓటు కీలకం కావడంతో కాంగ్రెస్ పార్టీ వాళ్లు బిఆర్ఎస్ పార్టీ వాళ్ల చాలా సంకటంలో పడ్డారు దీంతో ఇండిపెండెంట్ అభ్యర్థులు చాలా కీలకంగా మారారు అందుకని వారిని బుజ్జగించే సమయంలో చేరొకరికి మద్దతిస్తాననే విధంగా జరగడంతో పరిగిలో చైర్మన్ పదవి చాలా కీలకమైంది దాంతో ఈరోజు జరిగిన చైర్మన్ పదవి ప్రమాణస్వీకారంలో పోలీసులు కార్యకర్తలతో పరిగి పోటెత్తడం జరిగింది. ఇలా జరుగుతున్న తరుణంలో స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి రాజకీయ అనుభవంతో పరిగిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ చైర్మన్ కైవసం చేసుకోవాలనే విధంగా ఎవరికి అన్యాయం జరగకుండా తన ఓటు హక్కును కూడా వినియోగించుకొని పరిగిలో చైర్మన్ పదవిని దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పరిగి మున్సిపాలిటీ చైర్మన్ గా కుడుముల రజిత వెంకటేష్ ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన ఇండిపెండెంట్ అభ్యర్థి మూడవత్ హనుమంత్ వైస్ చైర్మన్ గా ఎన్నుకోవడం జరిగింది. అలాగే చైర్మన్ గా కుడుముల రజిత వెంకటేష్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది వైస్ చైర్మన్ గా మూడవత్ హనుమంత్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ప్రతి వార్డ్ కౌన్సిలర్ ప్రమాణస్వీకారం చేశారు కాంగ్రెస్ పార్టీ వారిద్దరి మద్దతు పరిగి మున్సిపాలిటీ ఎలక్షన్లో 10 వార్డులు కైవసం చేసుకున్నాయి దీంతో స్థానిక ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పరిగి మున్సిపాలిటీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిగి మున్సిపాలిటీ ఎలక్షన్లలో మన గెలుపుకు సహకరించిన సీనియర్ నాయకులకు కార్య కర్తలకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను . పరిగిలో మున్సిపాలిటీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేడంతో పరిగిలో ఏ వార్డు అయిన మనదే అనే విధంగా పరిగణి డెవలప్ చేస్తానని చెప్తున్నాను.ఎవరు ఏమైనా పరిగి అభివృద్ధి పరిచే విధంగా చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు పరిధిలో ఏ అభివృద్ధి పని కావాలని నా దగ్గరికి వచ్చిన ప్రభుత్వంతో మాట్లాడి మన పరిగి రోడ్లతో అనేక సంక్షేమ పథకాలను తెచ్చిపెట్టి పరిగిని అభివృద్ధి పరిచే విధంగా చూస్తానని చెప్తున్నాను ఇవే కాకుండా ఇప్పుడు మన మళ్లీ జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో జడ్పీసీ ఎంపిటిసి ఎలక్షన్లు అతి త్వరలో రాబోతున్నాయి.కాబట్టి అందులో కూడా మన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి అనే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని చెబుతున్నాను ఈ కార్యక్రమంలో పరిగి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యువజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండేళ్ల కాంగ్రెస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించారు

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి సూర్యాపేట మున్సిపాలిటీనీ ప్రజలు హస్తగతం చేశారు**
**ప్రజా సమస్యలను గాలికి వదిలిన బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పారు.**
**పేటలో కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికల భారీ విజయోత్సవ ర్యాలీ**
**అడుగడుగున జన నీరాజనం... దామన్నకు ఈ విజయం అంకితం అంటూ నినాదాలు.**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి గార్ల సహకారంతో పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాం.**
**మమ్మల్ని నమ్మి ఇంత అఖండ మెజారిటీ ని అందించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు**
**చైర్ పర్సన్, వైస్ చైర్మన్ కు 31 మంది కాంగ్రెస్ , 3 స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతు**







**సూర్యాపేట జిల్లా** గత రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించి కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలో తిరుగు లేని విజయాన్ని అందించారని, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య గారు, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గారు, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు గారు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి.అంజద్ అలి అన్నారు.సూర్యాపేట మున్సిపాలిటీలో 31 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ తన కౌన్సిలర్లతో పాటు మరో ముగ్గురు స్వతంత్ర కౌన్సిలర్లను కలుపుకొని చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది వైస్ చైర్మన్ గా మహమ్మద్ షఫీ ఉల్లా లను ఎన్నుకొని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పట్టణంలో భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా మున్సిపల్ పాలక వర్గం తో కలసి భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీలో ప్రజలు కాంగ్రెస్ ను ఆదరించారని అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టి సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం చేశారన్నారు. గత పది ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రజా సమస్యలను గాలికి వదిలిందని అందుకే ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. గత ప్రభుత్వాల్లో జాతీయ రహదారిపై ఉన్న సూర్యాపేట జిల్లా కేంద్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సూర్యాపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉంచి అభివృద్ధిలో నెంబర్ వన్ గా చేస్తామన్నారు. ప్రజాసేవ చేయాలనే కృత నిశ్చయంతో ఉన్న నాయకులకే పార్టీ టికెట్లు కేటాయించిందని అదే తమ అభ్యర్థుల విజయానికి కారణమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లంతా నిబద్ధతతో ప్రజాసేవ కోసం ముందుకు వచ్చారని వారంతా ప్రజల మధ్యలో ఉంటూ ఎప్పుడు ఎలాంటి సమస్య వచ్చిన అండగా ఉంటారన్నారు.సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మొరిశెట్టి నివేదిత లక్షాది గార్లు ప్రజలకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలందరికీ అందిస్తారని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వీధివీధిలో ప్రజలు జననిరాజనాలు పలికారు. సూర్యాపేట మున్సిపాలిటీ హస్తగతం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ ఈ విజయం మాజీ మంత్రి దివంగత రాంరెడ్డి దామోదర్ రెడ్డిగారికి అంకితమంటూ నినాదాలు చేశారు.
ఈ ఎన్నికల్లో టికెట్ దక్కని నాయకులకు కో ఆప్షన్, రాష్ట్ర స్థాయి లో డైరెక్టర్ పదవులను నియమించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా కుమ్మరికుంట్ల వేణుగోపాలని అధిష్టానం అనుమతితో ఖరారు చేసినట్లు డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**








**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట** నారాయణఖేడ్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపాలిటీ గా ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారుసోమవారంనారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన చైర్మన్ వైస్ చైర్మన్ ల తో పాటు కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు.నారాయణఖేడ్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా చైర్ పర్సన్ గా నగేష్ కుమార్ శేట్కర్ వైస్ చైర్ పర్సన్ గా దారం శంకర్ సెట్ ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు శు భాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారుప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద ఎత్తున మెజార్టీ ఇచ్చి గెలిపించినం దుకు నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే అన్నారు అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీతో బయలుదేరి విజయం సాధించిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గజమాలతో సన్మానించారుఈ కార్యక్రమంలో వారితో పాటు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమ హారతి , మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ , తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# పాక్ ఓటమిని శాసించింది వీరే..



టీ20 వరల్డ్ కప్ 2026లో భారత జట్టు పాకిస్థాన్‌పై మరో చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. దాంతో సూపర్-8లో తన స్థానాన్ని దాదాపు ఖరారు చేసుకుంది. ఎంతో ఉత్కంఠ రేపుతుందని ఆశించిన ఫ్యాన్స్ కు నిరాశ కలిగిస్తూ ఏకపక్షంగా సాగిన మ్యాచులో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో జరిగిన పోరులో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని టీమ్ ఇండియా అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో అద్భుత ప్రదర్శన చేసింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 175 పరుగులు బోర్డుపై ఉంచింది. టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్‌పై భారత్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. ఆరంభంలోనే షాక్ తగిలినప్పటికీ, ఆ తర్వాత మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ తన ధనాధన్ బ్యాటింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. ఇషాన్ వేగంగా పరుగులు రాబడుతూ 40 బంతుల్లో 77 పరుగులు చేశాడు. స్టేడియం నలుమూలలా షాట్లు ఆడుతూ పాకిస్థాన్ బౌలర్లపై ఒత్తిడి పెంచడంలో సక్సెస్ అయ్యాడు. తన పరుగులతో భారత విజయంలో కీలక పాత్ర పోషించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ దక్కించుకున్నాడు. ఇషాన్ కిషన్ అవుట్ అయిన తర్వాత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. మిడిల్ ఓవర్లలో ఆచితూచి బ్యాటింగ్ చేస్తూ తిలక్ వర్మతో కలిసి భాగస్వామ్యం నెలకొల్పి జట్టు స్కోరును 170 దాటించడంలో కీలకపాత్ర పోషించాడు. . సూర్య 29 బంతుల్లో 32 పరుగులు చేయగా.. చివర్లో ఆల్ రౌండర్ శివమ్ దూబే 158.82 స్ట్రైక్ రేట్‌తో 27 పరుగులు చేశాడు. దాంతో భారత్ ఈ పిచ్ మీద పాక్‌కు భారీ టార్గెట్ ఇవ్వగలిగారు. 175 పరుగుల టార్గెట్ కాపాడుకునే క్రమంలో బరిలోకి దిగిన భారత జట్టుకు బౌలర్లు అద్భుత ఆరంభాన్ని ఇచ్చారు. హార్దిక్ పాండ్యా తన మొదటి ఓవర్లోనే పాకిస్థాన్ ఓపెనర్‌ను అవుట్ చేసి తొలి దెబ్బ కొట్టాడు. 3 ఓవర్లలో కేవలం 16 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీశాడు. తన బౌలింగ్ లో పాక్ బ్యాటర్లకు స్వేచ్ఛగా ఆడే అవకాశం ఇవ్వలేదు. పాక్ స్పిన్నర్లతో ఇబ్బంది పెడితే భారత్ మాత్రం పేసర్లు, స్పిన్నర్లతో పాక్ ను కట్టడి చేసింది. భారత ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా తన స్పెల్‌లో సయీమ్ అయూబ్, పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా వికెట్లు తీసి పాకిస్థాన్ బ్యాటింగ్‌ను బ్యాక్‌ఫుట్‌లోకి నెట్టాడు. బుమ్రా బౌలింగ్ తో పాక్ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ అక్షర్ పటేల్ రాణించాడు. పాకిస్థాన్ కీలక బ్యాటర్లను అవుట్ చేసి మ్యాచ్‌పై భారత్ పట్టు బిగించేలా చేశాడు. వీరికి తోడు మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కూడా ఒకే ఓవర్లో రెండు వికెట్లు తీశాడు. 176 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ జట్టు భారత బౌలర్ల ధాటికి 114 పరుగులకే కుప్పకూలింది. ఈ విజయంతో భారత్ తన గ్రూపులో అగ్రస్థానాన్ని నిలుపుకుంది. టీ20 వరల్డ్ కప్‌లో పాక్ పై భారత్ ఆధిక్యం 8-1కి పెరిగింది. భారత్ నెక్స్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 18న నరేంద్ర మోదీ స్టేడియంలో నెదర్లాండ్స్‌తో ఆడనుంది.




# వ్యూవర్‌షిప్‌లో జియో హాట్‌స్టార్ ఆల్‌టైమ్ రికార్డ్!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్‌తో అధికార బ్రాడ్‌కాస్టర్ జియో హాట్‌స్టార్ పంట పండింది. ఈ మ్యాచ్‌లో భారత్ ఆధిపత్యం చెలాయించి మ్యాచ్‌ను ఏకపక్షంగా ముగించినా..వ్యూయర్‌షిప్‌లో మాత్రం సరికొత్త రికార్డ్ నమోదైంది. ఈ మ్యాచ్‌కు 45.4 కోట్ల కాన్‌కరెంట్ వ్యూస్ వచ్చాయని జియో హాట్‌స్టార్ అధికారికంగా ప్రకటించింది. క్రికెట్ చరిత్రలోనే ఇది సరికొత్త రికార్డ్. క్రికెట్ లైవ్ మ్యాచ్‌లు డిజిటల్ ఫ్లాట్‌ఫామ్స్ వేదికగా అందుబాటులోకి వచ్చాక వ్యూస్ విపరీతంగా పెరిగాయి.ఇప్పటి వరకు క్రికెట్ చరిత్రలో ఒకే సమయంలో అత్యధికంగా చూసిన మ్యాచ్ 2023 వన్డే ప్రపంచ కప్ ఫైనల్ (భారత్ జం ఆస్ట్రేలియా). దీనికి 5.9 కోట్ల లైవ్ కాన్‌కరెంట్ వ్యూస్ వచ్చాయి. అయితే జియో హాట్ స్టార్ తాజాగా ప్రకటించిన వ్యూస్. మ్యాచ్ మొదలైనప్పటి నుంచి చివరి వరకు వచ్చి వెళ్లిన మొత్తం జనాభా సంఖ్య. కానీ లైవ్ కాన్‌కరెంట్ వ్యూయర్‌షిప్ అంటే ఒకే సమయంలో లైవ్‌లో ఉన్నవారు. భారత్-పాక్ మ్యాచ్‌కు ఈ సంఖ్య 6 కోట్లుగా ఉన్నట్లు సమాచారం. ఆదివారం కొలంబో వేదికగా జరిగిన ఈ హైఓల్టేజ్ మ్యాచ్‌లో భారత్ సంపూర్ణ ఆధిపత్యం చెలాయించి 61 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్‌కు ప్రతికూలంగా ఉన్న వికెట్‌పై భారత్ 176 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించగా.. పాకిస్థాన్ 114 పరుగులకే కుప్పకూలింది. ఈ భారీ విజయంతో గ్రూప్-ఏ నుంచి టీమిండియా సూపర్-8 బెర్త్ దక్కించుకోగా.. పాకిస్థాన్ తమ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. 61 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలవ్వడంతో పాకిస్థాన్ నెట్‌రన్‌రేట్ కూడా దెబ్బతిన్నది.ఈ మ్యాచ్ నేపథ్యంలో పాకిస్థాన్ బాయ్ కట్ డ్రామా ఆడింది. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని ప్రకటించింది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఉత్కంఠ పెరిగింది. ఐసీసీ జోక్యంతో తలొగ్గి మ్యాచ్ ఆడింది. దాంతో ఈ మ్యాచ్‌కు విపరీతమైన క్రేజ్ పెరిగింది. మిస్టరీ స్పిన్నర్ ఉస్మాత్ తారిక్ విలక్షణమైన యాక్షన్ మ్యాచ్‌పై ఆసక్తిని రెట్టింపు చేసింది.



# 10వ తరగతి పరీక్షలకు వైభవ్ సూర్యవంశీ డుమ్మా!

టీమ్ ఇండియా అండర్-19 ప్రపంచ కప్ 2026 టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ. గత ఏడాది నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తున్నాడు ఈ టీనేజ్ సంచలనం. ఇటీవల వైభవ్ సూర్యవంశీ 10వ తరగతి పరీక్ష రాయబోతున్నాడని వార్త వచ్చింది. తాజా సమాచారం ప్రకారం వైభవ్ సూర్యవంశీ పరీక్షలకు హాజరు కావడం లేదు. ఈ విషయాన్ని క్రికెటర్ వైభవ్ తండ్రి స్వయంగా తెలిపారు. తాజ్‌పూర్ లోని మోడెస్టీ పాఠశాల ప్రిన్సిపాల్ ఆదర్శ్ కుమార్ అలియాస్ పింటూ మాట్లాడుతూ వైభవ్ సూర్యవంశీ తండ్రితో మాట్లాడిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ బిజీ షెడ్యూల్ కారణంగా వైభవ్ పరీక్షలు రాయలేకపోతున్నాడని, అయితే అతని ప్రిపరేషన్స్, ఎగ్జాట్ సెంటర్ సంబంధించిన అన్ని ఫార్మాలిటీస్ పూర్తయ్యాయని ఆయన అన్నారు. మొదట తాను పరీక్షలకు హాజరు కావాలని బీసీసీఐని పర్మిషన్ అడిగాడని వార్తలు వచ్చాయి. కానీ అండర్ 19 టీం బిజీ షెడ్యూల్స్, మ్యాచ్‌లకు అందుబాటులో ఉండేందుకు టెన్త్ బోర్డ్ ఎగ్జామ్స్ రాయడం లేదని తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం వైభవ్ సూర్యవంశీ ఎగ్జామ్ సెంటర్ పోడ్డార్ ఇంటర్నేషనల్ స్కూల్, సమస్తిపూర్ లో ఉంది. స్కూల్ ప్రిన్సిపాల్ నీల్ కిషోర్ ఈ విషయాన్ని ధృవీకరిస్తూ వైభవ్ అడ్మిట్ కార్డు వచ్చిందని, అన్ని అవసరమైన డాక్యుమెంట్లు స్కూల్ యాజమాన్యం వద్ద భద్రంగా ఉంచామని చెప్పారు. వైభవ్ సాధారణ విద్యార్థిలాగే పరీక్షకు వస్తాడని, అతని కోసం ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయలేదని ఆయన స్పష్టం చేశారు.

# 19 ఏళ్ల తర్వాత చరిత్ర సృష్టించిన ఇషాన్ కిషన్..!



టీ20 వరల్డ్ కప్‌లో దాయాది దేశాల మధ్య జరిగిన హై-వోల్టేజ్ పోరులో టీమిండియా ఘనవిజయం సాధించింది. భారత బౌలర్లు నిప్పులు చెరిగే బంతులతో విరుచుకుపడటంతో.. పాక్ బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయిన పాకిస్తాన్ జట్టును.. భారత్ 61 పరుగుల భారీ తేడాతో చిత్తు చేసి, తన అజేయమైన రికార్డును కొనసాగించింది. ముందుగా టాస్ గెలిచిన పాకిస్తాన్ జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో భారత జట్టు మొదట బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా క్రీజులోకి వచ్చారు. అయితే, అభిషేక్ డకౌట్ రూపంలో మొదటి ఓవర్లోనే ఔట్ అయ్యాడు. దీంతో పాక్ ప్లేయర్లు సంబరాలు చేసుకున్నారు. అయితే, వారి ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ పాకిస్తాన్ బౌలర్లపై బ్యాటుతో విరుచుకుపడ్డాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ హిస్టరీ క్రియేట్ చేశాడు. ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2007 ఫైనల్ తరువాత పాకిస్తాన్ జట్టుపై హాఫ్ సెంచరీ బాదిన తొలి ఓపెనర్‌గా ఇషాన్ కిషన్ చరిత్రకెక్కాడు. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా ఆదివారం పాకిస్తాన్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 40 బంతుల్లో 77 పరుగులు చేయడం ద్వారా ఈ ఘనత సాధించాడు. పాకిస్తాన్ జట్టుపై జరిగిన మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన ఇషాన్ కిషన్ 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో గత 19 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టాడు. గత 19 ఏళ్లలో ఏ భారత ఓపెనర్ కూడా పాక్‌పై టీ20 ప్రపంచ కప్‌లో హాఫ్ సెంచరీ సాధించలేదు. చివరి సారిగా 2007 టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో గౌతమ్ గంభీర్ ఓపెనర్‌గా వచ్చి పాకిస్తాన్‌పై హాఫ్ సెంచరీ సాధించాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ భారత ఓపెనర్ హాఫ్ సెంచరీ సాధించలేదు.

### 24 పరుగుల తేడాతో ఓడిన ఇటలీ
### సూపర్ 8 రేసు నుంచి ఇటలీ నిష్క్రమణ
### సూపర్ 8కు చేరిన ఇంగ్లాండ్ జట్టు

# ఇంగ్లాండ్‌ను వణికించిన ఇటలీ



టీ20 వరల్డ్‌కప్‌లో ఇంగ్లాండ్ మూడో విజయం నమోదు చేసి సూపర్ 8కు దూసుకెళ్లింది. గ్రూప్ దశలో భాగంగా సోమవారం ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో 24 పరుగుల తేడాతో నెగ్గింది. ఇంగ్లాండ్ నిర్దేశించిన 203 పరుగుల టార్గెట్‌ను ఇటలీ ఓవర్లన్నీ ఆడి 178 పరుగులకు ఆలౌట్ అయ్యింది. బెన్ మనెంటి (60 పరుగులు, 25 బంతుల్లో) మెరుపు ఇన్నింగ్స్ వృథా అయ్యింది. ఇంగ్లాండ్ బౌలర్లలో శామ్ కరన్, జెమీ ఒవర్టన్ చెరో 3, జోఫ్రా ఆర్చర్ 2, విల్ జాక్స్, ఆదిల్ రషీద్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. విల్ జాక్స్ (53 పరుగులు, 22 బంతుల్లో) మెరుపు హాఫ్ సెంచరీ సాధించాడు. టామ్ బంటన్ (30 పరుగులు), ఫిల్ సాల్ట్ (28 పరుగులు), శామ్ కరన్ (25 పరుగులు), జాకబ్ బెతెల్ (23 పరుగులు) ఆకట్టుకున్నారు. ఇటలీ బౌలర్లలో గ్రాంట్ స్టీవార్ట్, క్రిషన్ కలుగమానే చెరో 2, జేజే స్మట్స్, అలీ హసన్, బెన్ మనెంటి తలో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ టోర్నీలో రెండో ఓటమితో గ్రూప్ సీ నుంచి ఇటలీ సూపర్ 8 రేసు నుంచి నిష్క్రమించింది. ఇప్పటిదాకా మూడు మ్యాచ్‌లు ఆడగా, ఇటలీ ఒక మ్యాచ్ (నేపాల్‌తో)లోనే నెగ్గింది. ఇక లీగ్ స్టేజ్‌లో చివరిదైన నాలుగో మ్యాచ్ ఫిబ్రవరి 19న వెస్టిండీస్‌తో జరగనుంది. ఈ గ్రూప్‌లో ఇప్పటికే వెస్టిండీస్ సూపర్ 8కు అర్హత సాధించింది.

# రోహిత్ శర్మ, వసీం అక్రమ్ ఆలింగనం..



ప్రపంచ క్రికెట్‌లో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, అదొక ఎమోషన్. శ్రీలంక వేదికగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా ఆదివారం (ఫిబ్రవరి 15) జరిగిన పోరులో టీమిండియా అద్భుత విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో ఆట కంటే కూడా మైదానం వెలుపల జరిగిన కొన్ని సంఘటనలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ముఖ్యంగా ఇరు జట్ల ఆటగాళ్లు కనీసం చేతులు కూడా కలుపుకోకపోవడం ఒక ఎత్తైతే, టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, పాక్ దిగ్గజం వసీం అక్రమ్ ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం చర్చనీయాంశమైంది. 2025 ఆసియా కప్ నుంచి ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఆటగాళ్లు ఒకరికొకరు షేక్ హ్యాండ్ ఇచ్చుకోవడం మానేశారు. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌లో కూడా టాస్ సమయంలో సూర్యకుమార్ యాదవ్, పాక్ కెప్టెన్‌కు కనీసం చేయి కూడా కలపలేదు. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా ప్లేయర్లు నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కి వెళ్ళిపోయారు తప్ప గతంలోలా పలకరించుకోలేదు. అయితే, ఈ టీ20 ప్రపంచకప్‌కు అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న రోహిత్ శర్మ మాత్రం తన క్రీడా స్ఫూర్తిని చాటుకున్నాడు.

# ఆస్ట్రేలియా జట్టులోకి స్టీవ్ స్మిత్ !!

### టీ20 ప్రపంచ కప్ నుంచి తప్పుకున్న మిచెల్ మార్ష్



ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్ 2026 టీ20 ప్రపంచ కప్ నుంచి తప్పుకున్నాడు. ఐర్లాండ్ తో మ్యాచ్ కు ముందు ప్రాక్టీస్ సమయంలో మార్ష్ గాయపడ్డాడు. దీని వల్ల అతను మొదటి రెండు మ్యాచ్ లు ఆడలేకపోయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అతను టోర్నమెంట్ కు పూర్తిగా దూరమయ్యాడు. ఆస్ట్రేలియా జట్టులో మిచెల్ మార్ష్ స్థానంలో స్టీవ్ స్మిత్ చేరాడన్నది కీలక వార్త. శ్రీలంకతో జరిగే కీలక మ్యాచ్ లో అతను ఆడనున్నాడు.స్టీవ్ స్మిత్‌ను ఒక ప్రధాన టెస్ట్ బ్యాట్స్‌మన్‌గా పరిగణిస్తారు. కానీ, అతను గొప్ప టీ20 బ్యాట్స్‌మన్ కూడా. టీ20 క్రికెట్‌లో అతని ఫామ్ కూడా ఆకట్టుకుంటుంది. సిడ్నీ సిక్సర్స్ తరపున బిగ్ బాష్ లీగ్‌లో స్మిత్ అసాధారణంగా రాణించాడు. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ 59.8 సగటుతో 299 పరుగులు చేశాడు. ముఖ్యంగా, అతని స్ట్రైక్ రేట్ 167.97గా ఉంది.

మంగళవారం, ఫిబ్రవరి 17, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12




# ఫౌజీ షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం

ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం ఫౌజీ షూటింగ్‌లో స్వల్ప ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. గుర్రపు స్వారీ సన్నివేశం చిత్రీకరణ సమయంలో ప్రభాస్ కింద పడిపోవడంతో చేతులకు చిన్న గాయాలు అయినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. చిత్ర బృందం వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించగా, గాయాలు తీవ్రంగా లేవని తెలిసింది. వైద్యులు ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ప్రభాస్ సురక్షితంగానే ఉన్నారని, త్వరలోనే మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారని యూనిట్ తెలిపింది. ఈ వార్తతో అభిమానులు తొలుత ఆందోళన చెందగా, గాయాలు చిన్నవేనని తెలిసి ఊపిరి పీల్చుకున్నారు. 'ఫౌజీ' చిత్రానికి హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో సీతారామంతో ప్రశంసలు అందుకున్న ఆయన, ఈసారి మరింత ఎమోషన్‌తో కూడిన యాక్షన్ డ్రామాను భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటిష్ సైనికుడి పాత్రలో కనిపించ నున్నారని సమాచారం. దేశభక్తి, ప్రేమ, త్యాగం వంటి అంశాలతో కథ నడుస్తుందని తెలుస్తోంది. గుర్రపు స్వారీతో కూడిన హై వోల్టేజ్ చేజింగ్ సన్నివేశం సినిమాకే హైలైట్‌గా నిలవనుందని, భారీ సెట్స్ మరియు విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సన్నివేశాలను రూపొందిస్తున్నారని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ చిత్రంలో ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# 22న ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి రెండో పాట

ఏపీ ఉప ముఖ్యమంత్రి, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్‌పై అభిమానుల్లో అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది మార్చి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు ఇప్పటికే నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రం నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన తొలి పాట 'దేఖ్లేంగే సాలా' ఫ్యాన్స్‌ను ఫిదా చేయగా.. ఇప్పుడు రెండో సింగిల్ విడుదలకు చిత్రబృందం సిద్ధమైంది. ఆరా ఆఫ్ ఉస్తాద్ పేరుతో రానున్న ఈ పవర్‌ఫుల్ యాంథమ్‌ను ఈ నెల 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా తాజాగా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. యాక్షన్, ఎమోషన్, ఫ్యామిలీ డ్రామా మిక్స్‌తో ఈ చిత్రం భారీ మాస్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజా పోస్టర్‌లో పవన్ కల్యాణ్ ఎదుట భారీ జనసముద్రం కనిపించడం ఆకట్టుకుంటుండగా.. ప్రస్తుతం అది సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. గబ్బర్ సింగ్ తర్వాత పవన్ –హరీష్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుండటం, పైగా డీఎస్పీ సంగీతం అందిస్తుండటంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.






# చిరంజీవి చేసిన సాయం చాలా గొప్పది

తెలుగు సినీ పరిశ్రమలోకి ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎంట్రీ ఇచ్చి మెగాస్టార్ స్థాయికి ఎదిగారు చిరంజీవి. ఎంతో మందికి ఆయన ప్రస్థానం ఓ స్ఫూర్తిదాయకం. అంతేకాదు, యువ ప్రతిభను ప్రోత్సహించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నటుడు సాయి కుమార్ మాట్లాడుతూ... చిరంజీవి గొప్పదనాన్ని ప్రశంసించారు. అప్పట్లో పవన్ కల్యాణ్ మొదటి సినిమా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' రిలీజ్‌కు సిద్ధంగా ఉండగా... సాయికుమార్ హీరోగా నటించిన చిత్రం 'పోలీస్ స్టోరీ' తెలుగులో డబ్ అయ్యి రిలీజ్ కావాల్సి ఉంది. సాయికుమార్ డబ్బింగ్ ఆర్టిస్ట్‌గానే గుర్తింపు పొందారు కాబట్టి, తెలుగులో హీరోగా మార్కెట్ లేదని భావించారు. దీంతో, మీరు ఈ సినిమాను ప్రమోట్ చేస్తే బాగుంటుందని చిరంజీవిని అడిగారు. అయితే, తమ విన్నపాన్ని తొలుత చిరంజీవి సున్నితంగా తిరస్కరించారని సాయికుమార్ తెలిపారు. తాను బాగుందని చెబితే సినిమాకు ప్రేక్షకులు వస్తారని... కానీ, సినిమా బాగోకపోతే తనను తిట్టుకుంటారని చిరంజీవి అన్నారని చెప్పారు. కానీ, తాను పట్టుబట్టడంతో చిరంజీవి సినిమా చూశారని... ఆ తర్వాత తన నటనను అభినందించడమే కాకుండా... ప్రమోషన్ కోసం ఒక వీడియో కూడా చేశారని తెలిపారు. ఆ వీడియో వల్ల 'పోలీస్ స్టోరీ'కి భారీ ఓపెనింగ్స్ వచ్చాయని సాయికుమార్ వెల్లడించారు. ఇప్పుడు ఆ జ్ఞాపకాన్ని గుర్తుచేసుకుంటూ సాయికుమార్ గర్వంగా చెబుతూ... "ఒక పక్క తమ్ముడి సినిమా రిలీజ్ ఉండగా... మరో పక్క చిన్న సినిమాను, యంగ్ యాక్టర్‌ను ఎంకరేజ్ చేయడం చిరు గారి గొప్పదనం" అని కితాబునిచ్చారు.

# సిద్ధూతో క్రేజీ డైరెక్టర్




స్టార్ బాయ్ సిద్ధూ డీజె టిల్లు, –టిల్లూ స్క్వేర్ సినిమాలతో తనదైన మార్కు క్రైమ్ కామెడీ సినిమాలని అందించిన బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్‌లని సొంతం చేసుకున్నాడు. మంచి మార్కెట్‌ని ఏర్పరచుకున్న సిద్ధూ జొన్నలగడ్డ ఆ తరువాత స్పై కామెడీ డ్రామా అంటూ చేసిన –జాక్–, రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో చేసిన –తెలుసు కదా– చిత్రాలు బ్యాక్‌టు బ్యాక్ బాక్సాఫీస్ వద్ద తీవ్ర నిరాశకు గురి చేశాయి. ప్రస్తుతం రవికాంత్ పేరేపు డైరెక్ట్ చేస్తున్న మూవీలో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.ఇదిలా ఉంటే సార్, లక్కీ భాస్కర్ సినిమాలతో వరుసగా సక్సెస్‌లని సొంతం చేసుకుని క్రేజీ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరితో కలిసి సిద్ధూ జొన్నలగడ్డ ఓ క్రేజీ ప్రాజెక్ట్ని చేయబోతున్నాడని తెలిసింది. ప్రస్తుతం వెంకీ అట్లూరి కోలీవుడ్ స్టార్ సూర్య కథానాయకుడిగా ఓ భారీ ఫ్యామిలీ యాక్షన్ డ్రామాని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. –ప్రేమలు– ఫేమ్ మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీకి –విశ్వనాథం అండ్ సన్స్– అనే టైటిల్‌ని పరిశీలిస్తున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు మొదలు పెట్టారు.ఈ నేపథ్యంలోనే వెంకీ అట్లూరి ఫస్ట్ టైమ్ స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డతో కలిసి పని చేయబోతున్నాడని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే వీరిద్దరు కలిసి వర్క్ చేయబోయేది థియేట్రికల్ మూవీ కోసం కాదని, వెబ్ సిరీస్ కోసమని తెలిసింది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్ కోసం వీరిద్దరు కలిసి వర్క్ చేయబోతున్నారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నట్టుగా టాలీవుడ్ వర్గాల కథనం.ఫ్యామిలీ ఎమోషన్స్‌కు ఎంటర్‌టైన్‌మెంట్‌ని జోడించి సినిమాలు రూపొందించడంతో దిట్ట అని వెంకీ అట్లూరి ఇప్పటికే –లక్కీ భాస్కర్– సినిమాతో నిరూపించుకున్నాడు. లైఫ్‌లో ఓడిపోయిన ఓ ఫ్యామిలీ మ్యాన్ ఎమోషనల్ జర్నీగా ఈ మూవీని వెంకీ అట్లూరి తెరకెక్కించిన తీరు ప్రతి ఒక్కరినీ విశేషం ఆకట్టుకుంది. ఓటీటీలోనూ ఈ మూవీకి మంచి ఆదరణ లభించడం, వెంకీ అట్లూరి టేకింగ్‌కి ప్రశంసలు దక్కడంతో నెట్ ఫ్లిక్స్‌లో వీవర్‌షిప్ పెరిగిందట. థియేట్రికల్ రిలీజ్‌కు మించి ఈ మూవీకి ఓటీటీలో ఆదరణ దక్కింది.ఫ్యామిలీ ఆడియన్స్ ఆదరణ పెరగడంతో వెంకీ సినిమాలకు నెట్ ఫ్లిక్స్‌లో మంచి డిమాండ్ ఏర్పడింది. దానికి సిద్ధూ జొన్నలగడ్డ కూడా తోడవ్వడంతో యూత్ ఆడియన్స్ కూడా ఎట్రాక్ట్ అయ్యే అవకాశం ఉందని గ్రహించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ ఈ క్రేజీ కాంబినేషన్‌లో వెబ్ సిరీస్‌కు ప్లాన్ చేస్తున్నాడు. నెట్‌ఫ్లిక్స్ కూడా సపోర్ట్ చేస్తుండటంతో దీనిపై అంచనాలు ఏర్పడ్డాయి.

# సింగర్ గా మెప్పిస్తున్న రాశీఖన్నా!

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ హీరోయిన్ రాశీ ఖన్నా ఆలపించిన శివ్ కైలాషోం కే వాసి భక్తిగీతం దేశవ్యాప్తంగా విశేష స్పందనను రాబట్టుకుంటోంది. రాశీఖన్నాకు నటిగానే కాకుండా సింగర్ గా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇప్పటికే రాశీ సింగర్ గా పలు పాటలు పాడారు. అయితే ఇప్పటివరకు రాశీ పాడింది కేవలం సినిమాల్లోని పాటలే.కానీ ఇప్పుడు రాశీ దేవుని పాట పాడి అందరినీ మెప్పిస్తోంది. మహా శివుడిపై తనకున్న ఆత్మీయ భక్తిని హృదయపూర్వకంగా వ్యక్తం చేస్తూ ఆమె ఆలపించిన పాట ఆధ్యాత్మిక స్పర్శతో అందరినీ ఆకట్టుకుంటోంది. అంతేకాదు, ఈ సాంగ్ గురించి రాశీ సోషల్ మీడియా లో షేర్ చేసుకున్న ఎమోషనల్ మెసేజ్ కూడా ఫ్యాన్స్ ను కదిలిస్తోంది.ఈ పాట అహంకారాన్ని తొలగించి, అంతరంగాన్ని మేల్కొలిపి, పరమశక్తి అయిన మహా శివునికి సంపూర్ణ సమర్పణ భావాన్ని కలిగించే ప్రార్థనలా అనిపించిందని, మహా శివరాత్రి లాంటి పవిత్ర రోజున ఈ పాటను ఆలపించడం తనకు అపారమైన ఆనందాన్నిచ్చిందని రాశీ తన పోస్టులో పేర్కొన్నారు. ఇక పాటలో రాశీ గొంతులోని మృదుత్వం, భావ వ్యక్తీకరణలోని నిష్కళంకత గీతాన్ని మరింత ప్రభావవంతంగా నిలబెట్టాయి.

ఇక రాశీ కెరీర్ విషయానికొస్తే తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు, సిరీస్‌లు చేస్తూ గ్లామర్ పాత్రలతో పాటూ పాత్ర ప్రధానమైన సినిమాల్లోనూ నటించి ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు ఈ భక్తి గీతంతో మరోసారి ఆడియన్స్ ను ఆకట్టుకున్న రాశీ, యాక్టింగ్ తోనే కాదు, స్వరంతో కూడా హృదయాల్ని గెలుచుకోవచ్చని నిరూపించారు.

ప్రస్తుతం రాశీ పలు భాషల్లో బిజీగా ఉన్నారు. తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన ఆమె నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా రిలీజ్ కు రెడీ అవుతోంది. ఫర్జీ సెకండ్ పార్ట్ లో కూడా రాశీ కీలక పాత్రలో కనిపించనున్నారు. బాలీవుడ్ లో తన స్థానాన్ని మరింత స్ట్రాంగ్ చేసుకునే దిశగా రాశీ అడుగులేస్తున్నారు. ఓ వైపు హీరోయిన్ గా సత్తా చాటుతూనే, మరోవైపు సింగర్ గా కూడా సత్తా చాటుతూ మల్టీ టాలెంటెడ్ హీరోయిన్ గా ఇండస్ట్రీలో రాణిస్తున్నారు.



# నాలుగు రోజుల్లో రిలీజ్.. సినిమా పేరు మార్చేశారు..




సాధారణంగా సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుందంటే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో వేగం పెంచుతుంది. వివిధ ఛానెల్‌కి ఇంటర్వ్యూలు ఇస్తూ.. పాటలు, టీజర్, ట్రైలర్‌లు విడుదల చేస్తూ.. హంగామా చేస్తారు. కానీ, ఓ సినిమా మాత్రం విడుదలకు మరో నాలుగు రోజులు ఉండగా.. ఏకంగా సినిమా టైటిల్‌నే మార్చేశారు. ఆ సినిమానే సుహాస్, శివానీ నాగరం జంటగా నటించిన 'హే భగవాన్'. గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది. అయితే సెన్సార్ బోర్డు ఈ సినిమా పేరు మార్చాలని సూచించింది. దీంతో చిత్ర బృందం 'హే భగవాన్' అనే టైటిల్‌ను 'హే బల్‌వంత్'గా మార్చింది. మారింది పేరు మాత్రమే అని.. వినోదం ఏ మాత్రం తగ్గదని చిత్ర నిర్మాణ సంస్థ పేర్కొంది. అయితే ఇలా సినిమా విడుదలకు ముందు చిత్రం టైటిల్ మార్చాలని ఒత్తిడి తేవడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 'కపుల్ ఫ్రెండ్లీ' అనే సినిమాకి కూడా టైటిల్ మార్చాలని లేకపోతే 'ఎ' సర్టిఫికేట్ ఇస్తామని సెన్సార్ బోర్డు హెచ్చరించింది. అయితే ఆ చిత్ర నిర్మాత 'ఎ' సర్టిఫికేట్ వచ్చిన ఫర్వాలేదు.. టైటిల్ మార్చేది లేదని.. అలాగే సినిమా విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో సినిమాకు బోర్డు 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com